




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 19 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 273 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## దావూద్‌పై విష ప్రయోగం?


మరణించినట్టు వార్తలు..ఖండించిన చోటా షకీల్



# కమ్ముకొస్తున్న కరోనా!

ఒక్కరోజే ఐదుగురు మృతి
కలవరపెడుతున్న జేఎన్.1 వేరియంట్
దేశవ్యాప్తంగా పెరుగుతున్న కేసులు
రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం
కర్ణాటకలో 60 ఏండ్లు పైబడిన వారు మాస్క్ ధరించడం తప్పనిసరి





న్యూఢిల్లీ, డిసెంబర్ 18: దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ బుసలు కొడుతున్నది. కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదుకాగా, ఐదుగురు మృతిచెందినట్టు సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు మృత్యువాతపడినట్టు తెలిపింది.

కేరళలో కొత్త వేరియంట్ జేఎన్.1 బయటపడిన నేపథ్యంలో తాజా పరిణామాలు కలవరపెడుతున్నాయి. కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కేరళలో కొత్త వేరియంట్ నేపథ్యంలో పొరుగు రాష్ట్రం కర్ణాటక ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. 60 ఏండ్ల పైబడిన వారు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచించింది.

## ఒకే కుటుంబంలో వరుసగా
# ఆరుగురి హత్య

స్నేహం ముసుగులో కిరాతకం!
నిజామాబాద్ జిల్లాలో అమానవీయ ఘటన
ఇంటిపై కన్నేసి ఇంటిల్లిపాదినీ బలిగొన్న స్నేహితుడు
నవంబర్ 28 నుంచి విడివిడిగా కడతేర్చిన కిరాతకుడు
కుటుంబంలో ఒక్కొక్కరినీ ఒక్కోచోటకు తీసుకెళ్లి హత్య
మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ దివ్యాంగురాలు
మోసాన్ని కప్పిపుచ్చుకొనేందుకు వరుస హత్యలు
యువతి మృతి కేసు కూపీ లాగితే కదిలిన డొంక
జల్సాల మోజులో ఉన్మాదిలా మారిన ప్రశాంత్
వరుస హత్యలతో ఉలిక్కిపడిన మాక్లూర్ గ్రామం



## వెయ్యి ఎకరాల్లో కొత్త
# పారిశ్రామికవాడలు

వెయ్యి ఎకరాల్లో కొత్త పారిశ్రామికవాడలుఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఏర్పాటుకు ప్రభుత్వ యోచన
బంజరు భూములను గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
పారిశ్రామిక అభివృద్ధిపై ఉన్నతాధికారులతో సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్): నూతన పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)కు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు మధ్యలో 500 నుంచి 1000 ఎకరాల మేరకు భూములను గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అవి సాగుకు పనికిరాని బంజరు భూములై ఉండటంతోపాటు విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 50 నుంచి 100 కి.మీ. దూరంలోపు



# సంక్రాంతి వరకు 4 గ్యారెంటీలు అమలు

ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలుచేస్తాం
పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, డిసెంబర్ 18

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాము ప్రకటించిన ఆరు గ్యారంటీలను తమ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలను ఆటంకం లేకుండా అమలుచేస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, ఈ నెల 28 వరకు మరో రెండు గ్యారెంటీల అమలును ప్రారంభిస్తామని చెప్పారు. సంక్రాంతి వరకు మిగతా రెండు గ్యారెంటీలను కూడా అమలు చేసేందకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అంశంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఈనెల 20న అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, భూములను ఆక్రమించిన వారిపై, నిధులు కొల్లగొట్టిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను వివరించుకునేందకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఇసుక, మట్టి, ఇతర మైనింగ్ మాఫియాపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికీ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. సంక్రాంతి నాటికి ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డుల మంజూరును కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

## బస్‌పాస్ రాయితీలకు
# 212.5 కోట్లు

బస్‌పాస్ ఫైల్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తొలి సంతకం
సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన రవాణాశాఖ మంత్రి



# 92 మంది ఎంపీల సస్పెన్షన్

ఈ పార్లమెంటు సెషన్లో సస్పెన్షన్ల పరంపర
గతవారం లోక్‌సభలో 14 మందిపై చర్యలు
సోమవారం ఒక్కరోజే 78 మంది బయటకు
రాజ్యసభలో 45.. లోక్‌సభలో 33 మంది
భద్రతావైఫల్య ఘటనపై పట్టువీడని విపక్షం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** పార్లమెంట్‌లో గత వారం చోటుచేసుకొన్న భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభలు సోమవారం అట్టుడికాయి. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనలు కొనసాగించారు. దీంతో సభా కార్యకలాపాలకు అటంకం కలిగిస్తున్నారని పేర్కొంటూ లోక్‌సభలో 33 మందిని, రాజ్యసభలో 45 మంది విపక్ష ఎంపీలను సభాపతులు సస్పెండ్ చేశారు. మొత్తంగా రెండు సభల నుంచి సోమవారం ఒక్కరోజే 78 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. గత వారం కూడా 14 మంది సభ్యులను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సెషన్‌లో ఇప్పటివరకు ఏకంగా 92 మంది ప్రతిపక్ష ఎంపీలను ప్రభుత్వం సస్పెండ్ చేసినట్టు అయింది.

**లోక్‌సభలో 33 మందిపై వేటు :** లోక్‌సభలో 30 మంది ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. స్పీకర్ పోడియం ఎక్కి నినాదాలు చేసిన మరో ముగ్గురిపై ప్రివిలేజ్ కమిటీ నివేదిక వచ్చేవరకు సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ తెలిపారు. సస్పెన్షన్ గురైన 33 మంది ఎంపీల్లో కాంగ్రెస్ నుంచి 11 మంది,



## ఒకే కుటుంబంలో వరుసగా
# ఆరుగురి హత్య

నిజామాబాద్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్):
నిజామాబాద్ జిల్లాలో అమానవీయ ఘటన చోటుచేసుకొన్నది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి హత్య కలకలం రేపుతున్నది. జల్సాలకు అలవాటు పడిన ఓ సైకో తన స్నేహితుడుసహా ఆరుగురిని హత్య చేశాడు. అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు, ఇద్దరు యువతులతోపాటు దంపతులను పొట్టనబెట్టుకున్నాడు. ఈ దారుణ ఘటనతో మాక్లూర్ గ్రామం ఉలిక్కిపడింది.

సినీఫక్కీలో జరిగిన ఈ హత్యలు సంచలనంగా మారాయి. హత్య చేసిన నిందితుల్లో ప్రశాంత్ అనే వ్యక్తికి 25 ఏండ్లు కాగా.. మిగిలిన ఇద్దరు మైనర్లుగా పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. ప్రశాంత్.. నవంబర్ 28 నుంచి వరుసగా ఈ హత్యలను ముగ్గురు దుండగులతో కలిసి చేసినట్టు తెలుస్తున్నది. ఆర్థిక లావాదేవీల విషయంలో తలెత్తిన ఘర్షణ మూలంగానే హత్యోదంతం దాకా వచ్చినట్టు తెలుస్తున్నది.

స్వగ్రామం వదిలి సుదూరంగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో కుటుంబంతో బతుకుతున్న ప్రసాద్‌తో కుట్రపూరితంగా స్నేహం చేసిన ప్రశాంత్ తాను అనుకొన్న పథకం ప్రకారమే హత్యలు చేసినట్టు సమాచారం. స్నేహితుడు ప్రసాద్ ఆస్తిని కొల్లగొట్టాలనే కుట్రతో ఇదంతా చేసినట్టు స్పష్టమవుతున్నది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి శివారులో డిసెంబర్ 14న వెలుగు చూసిన ఓ యువతి మృతదేహంతో అప్రమత్తమైన పోలీసులు.. లోతుగా దర్యాప్తు చేయగా ఈ విషయం బయటపడింది.

సీరియల్ హత్యల వెనుక నేపథ్యమిది
పోలీసులు, మాక్లూర్ గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం హంతకుడు ప్రశాంత్, హత్యకు గురైన ప్రసాద్ కుటుంబానిది నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రమే స్వగ్రామం. రాచర్లకూన ప్రసాద్ అనే వ్యక్తి ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లి రెండేండ్ల క్రితం సొంతూరికి తిరిగొచ్చాడు. గల్ఫ్‌లో ఉన్నప్పుడే ప్రసాద్ మూలంగా మోసపోయిన ఇదే గ్రామానికి చెందిన ఓ యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకొన్నది.

ఈ ఘటనతో ప్రసాద్ కుటుంబం ఇల్లు వదిలి వేరే గ్రామానికెళ్లి స్థిరపడింది. ప్రసాద్ తన పేరిట ఉన్న ఎకరం భూమిని బాధిత కుటుంబానికి రాసిచ్చి ఈ వ్యవహారాన్ని ముగించుకొన్నాడు. ఓ అమాయక యువతి ప్రాణాలను బలిగొన్న కారణంగా గ్రామంలో ప్రసాద్ కుటుంబంతో ఎవ్వరూ సత్సంబంధాలు పెట్టుకోకపోవడంతో కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి వెళ్లి తన కుటుంబంతో ప్రసాద్ బతుకుతున్నాడు.

ఈ సమయంలో స్వగ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. కుటుంబ పోషణకు అప్పు కోసం చూస్తున్న సమయంలో ప్రసాద్‌కు ప్రశాంత్ దగ్గరయ్యాడు. యువతి మృతి కేసులో నిందితుడిగా ఉన్నందున ఆస్తి బదలాయింపు కష్టం అవుతుందని చెప్పి తన పేరిట ఆస్తులు రాసిస్తే లోన్ ఇప్పిస్తానంటూ ప్రసాద్‌ను ప్రశాంత్ నమ్మబలికాడు. ఇదంతా నిజమేనని నమ్మి తన రెండు ఇండ్లు, ఒక ప్లాట్‌ను రాసిచ్చాడు. కొద్దిరోజులకు ప్రసాద్‌కు చెందిన ఒక ఇంటిని చెప్పా పెట్టకుండా వేరే వ్యక్తికి ప్రశాంత్ విక్రయించాడు.

ఈ విషయం తెలియడంతో ప్రశాంత్‌ను ప్రసాద్ నిలదీశాడు. ఇరువురి మధ్య కొద్దికాలంలోనే మొదలైన స్నేహం కాస్తా తీవ్ర వైరంగా మారింది. ఇల్లు విక్రయానికి సంబంధించిన డబ్బును ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తనకు రాజకీయ ప్రాబల్యం ఉందంటూ ప్రశాంత్ బెదిరింపులకు దిగాడు. వారం, పది రోజులుగా ఇరువురి మధ్య జరుగుతున్న జగడం ముదరడంతో ప్రసాద్‌ను, ఆయన కుటుంబాన్ని మట్టుపెట్టాలని ప్రశాంత్ నిర్ణయించుకొన్నాడు. స్థిరాస్తికి సంబంధించి హక్కుదారులెవ్వరూ ఉండకూడదని భావించి కుటుంబం మొత్తాన్ని హత్యచేయాలని నిర్ణయానికి వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

ఎలా హత్యచేశాడంటే?
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 44కు ఐదు కిలో మీటర్ల దూరంలో డిసెంబర్ 14న హత్యకు గురైన దివ్యాంగురాలైన ఓ యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. లైంగికదాడి చేసి పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. చుట్టుపక్కల సీసీ టీవీలను పరిశీలించగా ఒక అనుమానాస్పద కారును గుర్తించినట్టు తెలిసింది. ఈ కారు నంబర్‌తోపాటు సెల్‌ఫోన్ సిగ్నల్ డాటాను విశ్లేషించగా మాక్లూర్ మండలంలోని ప్రశాంత్ అనే యువకుడికి సంబంధించిన ఆనవాళ్లు బహిర్గతం అయ్యాయి. సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నివ్వెరపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. నిందితుడు చెప్పిన వివరాల మేరకు హత్యా వివరాలు ఇలా ఉన్నాయి.

1. డబ్బులిస్తానని నమ్మబలికి తొలుత రాచర్లకూన ప్రసాద్‌ను ప్రశాంత్ తన వెంట తీసుకెళ్లాడు. డిచ్‌పల్లి హైవే పక్కన హత్య చేశాడు. అక్కడే పూడ్చిపెట్టాడు.
2. కొన్నిరోజులుగా ప్రసాద్ కనిపించకపోవడంతో అప్పులిచ్చినవారు అతడిపై ఫిర్యాదు చేశారు. దీంతో ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారని వెంటనే పోలీస్‌స్టేషన్‌కు రావాలని ప్రసాద్ భార్య రమణిని నమ్మించాడు. తన వెంట తీసుకొని వెళ్లి బాసర వద్ద హత్యచేసి, గోదావరిలో పడేశాడు.
3. ప్రసాద్, అతడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని నమ్మించి ప్రసాద్ చెల్లి స్వప్న (దివ్యాంగురాలు)ను తీసుకెళ్లి హత్య చేశాడు. మృతదేహాన్ని కనిపించకుండా చేశాడు.
4. ప్రసాద్ తల్లికి మాయమాటలు చెప్పి అతడి పిల్లలిద్దరినీ నిజామాబాద్, నిర్మల్ జిల్లా సరిహద్దులోని సోన్ బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి కిరాతకంగా చంపేసి, మృతదేహాలను కాలువలో పడేశాడు. అందులో ఒక మృతదేహం ఈ నెల 8న లభించగా, సోమవారం మరో మృతదేహం దొరికింది.
5. వీరందరూ పోలీసుల అదుపులో ఉన్నారని నమ్మించి ప్రసాద్ మరో చెల్లి స్రవంతిని ప్రశాంత్ తన వెంట తీసుకెళ్లాడు. ఆమెకు నిప్పంటించి చంపేశాడు.

కూపీ లాగితే కదిలిన డొంక
ప్రసాద్, అతడి భార్యను పోలీసులు అరెస్టు చేశారని నమ్మబలికి ప్రసాద్ ఇద్దరి చెల్లెళ్లు స్వప్న (దివ్యాంగురాలు), స్రవంతిని వేర్వేరుగా హంతకులు చంపేశారు. ఇందులో ఒకరి మృతదేహం భూంపల్లి శివారులో దొరకడంతోనే ఈ ఘాతుకం వెలుగులోకి వచ్చింది. వరుసగా మొదటి మూడు హత్యలను ప్రశాంత్ ఒక్కడే చేసినట్టుగా తెలుస్తున్నది. మిగిలిన హత్యలను ప్రశాంత్ సన్నిహితులైన మైనర్లు చేసినట్టు సమాచారం. నిందితులను కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

త్వరలోనే పూర్తి వివరాలను పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఆరుగురి హత్య ఉదంతంలో డిసెంబర్ 8న ప్రసాద్ కూతురు చైత్రిక, డిసెంబర్ 5న చేగుంటలో చెల్లె స్రవంతి, డిసెంబర్ 14న భూంపల్లిలో మరో చెల్లె స్వప్న (దివ్యాంగురాలు), డిసెంబర్ 18న కుమారుడు చైత్రిక్ మృతదేహాలను సోన్ బ్రిడ్జి(నిజామాబాద్ %--% నిర్మల్ సరిహద్దు) వద్ద పోలీసులు గుర్తించారు. ప్రసాద్, రమణి మృతదేహాలను వెలికి తీసే పనిలో పోలీసులు ఉన్నారు.

మోసాలకు కేరాఫ్ ప్రశాంత్
సీరియల్ కిల్లర్ ప్రశాంత్ వయసు 25 ఏండ్లే. పేద కుటుంబమే అయినా జల్సాలు చేసేవాడు. కొత్త కార్లు, బైక్‌లను కొని గ్రామంలో షో చేస్తుండటంతో కొంత మందిలో అతడిని ఫాలోఅయ్యేవారు. చిన్న వయసులోనే మాయమాటలు చెప్పడంలో ఆరితేరిన ప్రశాంత్‌కు ఇంతకు మునుపు భూ లావాదేవీల విషయంలో పదుల సంఖ్యలో ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉన్నది. వ్యవసాయ భూములకు రుణాలు ఇప్పిస్తానంటూ తన పేరిట ఆస్తులను రాయించుకోవడం.. వాటిని వేరే వ్యక్తులకు అమ్మేసి జల్సాలు చేయడం రివాజుగా మారింది.

ఎవరైనా ప్రశ్నిస్తే తనకు పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉందంటూ పలువురి ఫొటోలు చూపిస్తూ బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. మొన్నటి వరకు సైకిల్ కూడా లేని వ్యక్తి ఒక్కసారిగా కొత్త కారు, హైఫై సోకులను చూసి అమాయకులు అతరి బుట్టలో పడిపోయారు. ఇలా చాలా మంది మోసపోయి లబోదిబోమనగా ప్రసాద్ కుటుంబమైతే ఏకంగా ప్రాణాలే కోల్పోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా ప్రశాంత్ నడిపించిన భూ దందాల్లో లోతుగా విచారణ చేస్తే మరికొంతమంది అదృశ్యమైన వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశాలున్నట్టు మాక్లూర్ ప్రజలు భావిస్తున్నారు. అయితే ప్రశాంత్ చేతిలో హత్యకు గురైన ప్రసాద్ సైతం గతంలో ఒక యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు కాగా పలువురిని మోసం చేసిన కేసుల్లోనూ ముద్దాయి కావడం విశేషం.

# బస్‌పాస్ రాయితీలకు 212.5 కోట్లు

హైదరాబాద్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్):
: రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2023–24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేసే దస్త్రంపై మంత్రి తొలి సంతకం చేశారు. రవాణాశాఖకు సంబంధించి మూడో త్రైమాసికానికి సంబంధించిన రూ.162.50 కోట్లు విడుదల చేస్తూ మరోక దస్త్రంపై సంతకాలు చేశారు. అదే విధంగా హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌కి లక్ష రూపాయలు మెడిక్లెయిమ్ మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై సంతకం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పొన్నం తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణానికి మహిళల నుంచి విశేష స్పందన వస్తుందని, ఇదే స్ఫూర్తితో మిగతా గ్యారెంటీలను ప్రాధాన్య క్రమంలో తప్పక అమలు చేస్తామని స్పష్టంచేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పొన్నం ప్రభాకర్‌కు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణీప్రసాద్, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## దావూద్‌పై విష ప్రయోగం?

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: మాఫియా డాన్, ముంబై పేలుళ్ల నిందితుడు దావూద్ ఇబ్రహీంపై విష ప్రయోగం జరిగినట్టు వార్తలు వెలువడ్డాయి. పాకిస్థాన్‌లోని కరాచీలో నివాసముంటున్న దావూద్‌పై అతని సహచరులలో ఒకడు రెండు రోజుల క్రితం విషప్రయోగం చేశాడని, వెంటనే అతడిని దవాఖానకు తరలించారని ఓ వార్త షికారు చేసింది. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని, దవాఖాన వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. కరాచీలోని ఓ దవాఖానలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారని, కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులను మాత్రమే అనుమతిస్తున్నారని ఆ కథనాలు పేర్కొన్నాయి. నిజానికి దావూద్ మరణించాడని, ఆ విషయం బయటకు పొక్కకుండా నిగూఢంగా ఉంచారని మరో కథనం వెలువడింది. మరోవైపు పాకిస్థాన్‌లో ఆదివారం రాత్రి నుంచి ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగటంతో దావూద్‌పై వెలువడిన కథనాలకు మరింత బలం చేకూరింది. కరాచీతోపాటు లాహోర్, రావల్పిండి తదితర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్టు పాక్ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ తాత్కాలిక ప్రధాని అన్వర్ ఉల్ హక్ కాకల్‌కు ట్విట్టర్ అకౌంట్‌లో కూడా దావూద్ మృతికి సంబంధించిన ఒక కథనం కనిపించింది.

దావూద్ క్షేమం.. సురక్షితం: చోటా షకీల్
తమ బాస్ సజీవంగా, సురక్షింగా ఉన్నారని దావూద్‌కు అత్యంత అనుగు అనచరుడైన చోటా షకీల్ ప్రకటించాడు. ఆయన సీఎన్ఎన్–న్యూస్18 వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తాను కూడా దావూద్ మరణ వార్తలు విని షాక్‌కు గురయ్యానని చెప్పాడు. తాను శనివారం రోజునే దావూద్‌ను పలుమార్లు కలుసుకున్నానని వెల్లడించాడు. దావూద్‌పై విష ప్రయోగమూ జరుగలేదు, ఆయన దవాఖానలో కూడా చేరలేదని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్‌కు చెందిన ఒక యూట్యూబర్ ఎటువంటి ఆధారాలు లేకుండా దావూద్‌పై విష ప్రయోగం జరిగినట్టు వదంతులు సృష్టించాడని వెల్లడించాయి. ముంబైలో 1993లో జరిగిన భీకర పేలుళ్ల తరువాత దావూద్ పాకిస్థాన్‌కు పారిపోయాడు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ మాఫియా డాన్ పాక్‌లోనే ఉన్నప్పటికీ ఆ దేశం మాత్రం ఇంతవరకు ఈ విషయాన్ని ధ్రువీకరించలేదు. దావూద్ పాక్‌లోనే ఉన్నాడని అతని సోదరి హసీనా పార్కర్ కుమారుడు అలీషా పార్కర్ ఇటీవల వెల్లడించాడు.

## ధాన్యానికి ధర దక్కదాయె!

**కొనుగోలు కేంద్రాల్లేక ప్రైవేటుకు రైతులు**
**మార్కెట్లో క్వింటాలుకు రూ.400 తక్కువ**
**కేసముద్రం మార్కెట్లో రైతుల ఆందోళన**
**రీటెండర్లపై అధికారుల హామీతో విరమణ**

కేసముద్రం, డిసెంబర్18: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ రైతుల ఆందోళనలతో అట్టుడికింది. వ్యాపారులు ధాన్యం ధరను తగ్గించారంటూ రైతులు ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం 43 వేల బస్తాల ధాన్యం విక్రయానికి వచ్చింది. జైశ్రీరాం రకానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.3,301, కనిష్ఠంగా రూ.2,009 ధర పలికింది. ఆర్ఎన్ఆర్ రకానికి గరిష్ఠంగా రూ.3,159, కనిష్ఠంగా రూ.2,000, హెచ్ఎంటీ రకానికి గరిష్ఠంగా 3,259, కనిష్ఠంగా రూ.2,002 పలికింది. అయితే, గత శుక్రవారం కంటే తక్కువ ధర నిర్ణయించారంటూ రైతులు కోపోద్రిక్తులయ్యారు.

ఒకరిద్దరికే గరిష్ఠ ధర
రైతులు తీసుకొచ్చిన ఉత్పత్తులకు వ్యాపారులు ఈ–నామ్ ద్వారా టెండర్ వేస్తారు. దీనిని మార్కెట్ అధికారులు ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఓపెన్ చేసి ధర నిర్ణయిస్తారు. సోమవారం మార్కెట్‌కు పరిమితికి మించి ధాన్యం రావడంతో మధ్యాహ్నం 2 గంటల తరువాత టెండర్ ఓపెన్ చేసి రైతులకు ధాన్యం ధరలను తెలియపరిచారు. వాటిని పరిశీలించిన రైతు లు.. క్వింటాకు రూ.400 పైబడి ధర తగ్గించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యా న్ని బస్తాల్లోకి ఎత్తుతున్న కూలీలను అడ్డుకున్నారు.

బస్తాల్లోకి ఎత్తిన ధాన్యాన్ని కింద పోసి నిరసన తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే వ్యాపారులు ధాన్యం ధరను తగ్గించారంటూ రైతులు మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆ తరువాత మార్కెట్ ఎదుట వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించారు. విష యం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులు, మార్కెట్ అధికారులతో మాట్లాడినా శాంతించలేదు. చివరకు ఎక్కువ ధర పలికిన ధాన్యాన్ని రైతులు ఈరో జు అమ్ముకోవచ్చని, తక్కువ ధర పలికిన ధాన్యానికి మళ్లీ టెండర్ వేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. మార్కెట్‌కు పరిమితికి మించి ధాన్యం విక్రయానికి రావడంతో పేరుకుపోయింది. దీంతో మార్కెట్‌లో స్థలం లేకపోవడంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నీలం సుహాసిని మార్కెట్‌కు ఒకరోజు సెలవు ప్రకటించారు.



# కమ్ముకొస్తున్న కరోనా!

రాష్ట్రాలు, యూటీలకు కేంద్రం లేఖ
కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, యూటీలకు సోమవారం లేఖ రాసింది. కేసుల పెరుగుదల, జేఎన్.1 వేరియంట్ గుర్తించిన నేపథ్యంలో అలర్ట్‌గా ఉండాలని సూచించింది. అన్ని జిల్లాల్లో తగిన స్థాయిలో కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని స్పష్టం చేసింది. ఆర్టీపీసీఆర్ టెస్టులను పెంచాల్సిన అవసరం ఉన్నదని, అదేవిధంగా కొత్త వేరియంట్లను సకాలంలో గుర్తించేందుకు పాజిటివ్ శాంపిళ్లను సంబంధిత ల్యాబ్‌లకు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపాలని సూచించింది.
గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి చర్యల వల్లే కరోనా వ్యాప్తిని కట్టడి చేశామని, అయితే కొవిడ్–19 వైరస్ వ్యాప్తి చెందుతూనే ఉన్నదని, ఈ మహమ్మారి ప్రవర్తన భారత వాతావరణ పరిస్థితులు, ఇతర సాధారణ వ్యాధి కారకాలతో స్థిరత్వం పొందిందని ఆరోగ్యశాఖ కార్యదర్శి సుధాంశు పంత్ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో కేరళ తదితర రాష్ట్రాల్లో కేసులు స్వల్పంగా పెరుగుతుండటాన్ని ప్రస్తావించారు.
రాబోవు పండుగ సీజన్ నేపథ్యంలో వైరస్ మరింతగా వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇన్‌ఫ్లూయెంజా వంటి కేసులను పర్యవేక్షించాలని, జిల్లాల వారీగా నివేదించాలని సూచించారు. తద్వారా కేసుల పెరుగుదల ట్రెండ్‌ను ముందే గుర్తించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**కొత్త వేరియంట్ నుంచి వ్యాక్సిన్ల రక్షణ**

జేఎన్.1 ఇన్ఫెక్షన్ ఇతర వేరియంట్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలను కలుగజేస్తుందా అనే దానిపై స్పష్టత లేదని కేంద్రం పేర్కొన్నది. జేఎన్.1 తీవ్రత పెరిగే సూచన కూడా లేదని, ప్రస్తుతానికి ఉన్న ఇతర వేరియంట్లతో పోలిస్తే జేఎన్.1 ప్రజారోగ్యానికి ఎక్కువ ముప్పు కలిగిస్తుందనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని తెలిపింది. కొవిడ్–19 సోకిన వారికి ఇప్పుడు ఇస్తున్న ట్రీట్‌మెంటే జేఎన్.1కు కూడా సమర్థంగా పనిచేస్తుందని, అప్‌డేటెడ్ వ్యాక్సిన్లు కొత్త వేరియంట్ నుంచి రక్షణ కల్పిస్తాయని భావిస్తున్నట్టు పేర్కొన్నది.

**లాక్‌డౌన్ దిశగా సింగపూర్?**

సింగపూర్‌లో భారీగా కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఆ దేశం మరోసారి లాక్‌డౌన్ దిశగా సాగుతున్నది. డిసెంబర్ 3–9 మధ్య వారం వ్యవధిలో ఏకంగా 56,043 కొత్త కేసులు నమోదు కాగా, ఈ సంఖ్య అంతకుముందు వారం 32,035గా ఉన్నది. దీంతో ఆ దేశ ఆరోగ్య శాఖ అడ్వైజరీని అప్‌డేట్ చేసింది. తాజా అడ్వైజరీ ప్రకారం ప్రజలు అనారోగ్యంగా లేకున్నా బహిరంగ ప్రాంతాల్లో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆదేశించింది.
కేసుల పెరుగుదల నేపథ్యంలో సింగపూర్ ఎక్స్పో హాల్‌లో రెండో కొవిడ్ చికిత్స కేంద్రాన్ని కూడా ఆరోగ్య శాఖ తెరువున్నదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మలేషియాలో భారీగా కొవిడ్ కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. డిసెంబర్ 10–16 మధ్య 20,696 కేసులు నమోదయ్యాయి. ముందస్తు చర్యలు తీసుకొంటున్నామని పేర్కొన్న ఆరోగ్య మంత్రి అహ్మద్..లాక్‌డౌన్ విధించనున్నదని వార్తలను ఖండించారు.
కరోనాపై అప్రమత్తంగా ఉండాలి
అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం
పొరుగు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్నందున రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు. అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా కేరళలో జేఎన్.1 వేరియంట్ వెలుగుచూసిన నేపథ్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే పండుగల సీజన్ దృష్ట్యా ప్రజలు అవసరమైన మేరకు మాసులను ధరించాలన్నారు. కొవిడ్‌ను ఎదురొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని, వ్యాధినిర్ధారణ పరీక్షలకు కావాల్సిన కిట్స్, చికిత్సకు అవసరమైన మందులు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## వెయ్యి ఎకరాల్లో కొత్త
# పారిశ్రామికవాడలు

ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిపై సోమవారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమారతో కలసి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నూతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు కోసం హైదరాబాద్ మినహా 9 ఉమ్మడి జిల్లాల్లో బంజరు భూములను గుర్తించాలని, అవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, వాటిలో పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించని భూములపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

బల్క్‌డ్రగ్స్ పరిశ్రలపై విదేశాల్లో అధ్యయనం
రాష్ట్రంలో కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. హైదరాబాద్‌లోని నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ తదితర పారిశ్రామికవాడల విషయంలో ప్రత్యామ్నాయాలను సూచించాలని కోరారు. బల్‌డ్రగ్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటు కోసం మధ్య ప్రాచ్య, యూరప్ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం చేయాలని తెలిపారు. పరిశ్రమలకు థర్మల్ విద్యుత్తును కాకుండా సోలార్ పవర్‌ను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని, రాష్ట్రంలోని గ్రామాలను మాడల్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు తగు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాలానగర్‌లోని ఐడీపీఎల్ భూములపై కూడా ఆరా తీసిన సీఎం రేవంత్.. వాటి పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కృష్ణ భాసర్, సీఎంవో అధికారులు శేషాద్రి, శివధర్‌రెడ్డి, షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

**22న ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలు**

ప్రతి ఏటా నిర్వహిస్తున్న తరహాలోనే ఈసారి కూడా క్రిస్మస్ వేడుకలను ఈ నెల 22న అధికారికంగా నిర్వహించనున్నారు. ఇం దుకు ఎల్బీ స్టేడియం వేదిక కానున్న ది. వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానుండగా, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ కాంతివెస్లీ ఒక ప్ర కటనలో సోమవారం వెల్లడించారు.

# 92 మంది ఎంపీల సస్పెన్షన్

డీఎంకే–10, టీఎంసీ–9 చొప్పున ఉన్నారు. పోడియం ఎక్కి అభ్యంతరంగా ప్రవర్తించారంటూ ఎంపీలు కే జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలేక్ సస్పెన్షన్‌పై మంత్రి ప్రహ్లాద్ జోషి వేరే తీర్మానం పెట్టారు.

రాజ్యసభలో 45 మంది ఎంపీలు..
రాజ్యసభలో 45 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభలో ఎంపీల సస్పెన్షన్‌పై సభా నాయకుడు పీయూష్ గోయల్ తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను మూజవాణి ఓటుతో ఆమోదించారు. 11 మంది ఎంపీల ప్రవర్తనపై కమిటీ మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని సభ కోరింది. రాజ్యసభలో సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ ఎంపీలు ప్రమోద్ తివారీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సుర్జేవాలా, ఎస్పీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్, టీఎంసీ ఎంపీ శాంతను సేన్ తదితరులు ఉన్నారు.
పార్లమెంటరీ జవాబుదారీతనం లేదా?
గత వారం సస్పెన్షన్‌కు గురైన 13 మంది లోక్‌సభ ఎంపీల్లో కొంత మంది సోమవారం పార్లమెంట్ మెట్లపై కూర్చొని ఆందోళన చేపట్టారు. భద్రతా ఉల్లంఘన ఘటనపై హోంమంత్రి ప్రకటన చేయాలనే ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నెల 13న అసలు ఏం జరిగిందనే దానిపై ప్రధాని లేదా హోంమంత్రి ప్రజలకు స్పష్టంగా చెప్పాలని ఎంపీ మహ్మద్ జావీద్ డిమాండ్ చేశారు. ఎంపీల సస్పెన్షన్‌ను విపక్షాలు తీవ్రంగా ఖండించాయి. ప్రభుత్వ నియంతృత్వం తారాస్థాయికి చేరిందని, అసమ్మతిని అణచివేస్తున్నదని కాంగ్రెస్ విమర్శించింది. రాజ్యసభలో విపక్ష ఎంపీల ఆందోళనల నడుమే ప్రభుత్వం రెండు బిల్లులను ఆమోదించుకొన్నది. జమ్ముకశ్మీర్, పుదుచ్చేరి అసెంబ్లీల్లో కూడా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వర్తింపజేస్తూ తీసుకొచ్చిన రెండు బిల్లులను సభ మూజవాణి ఓటుతో ఆమోదించింది.

కేంద్రం గుప్పిట్లో ‘టెలికం’! బీలోక్‌సభలో బిల్లు
కీలకమైన టెలికమ్యూనికేషన్ బిల్లు–2023ను కేంద్రం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. టెలికం సర్వీసులపై కేంద్రానికి కీలక అధికారాలు కట్టబెడుతూ బిల్లులో నిబంధనలు పొందుపరిచింది. జాతీయ భద్రత పేరుతో టెలికం సర్వీసులను టేకోవర్ చేసుకునేందుకు, సస్పెండ్ చేసేందుకు కేంద్రానికి అధికారం ఉంటుంది. మరోవైపు కొత్త సిమ్ కార్డులు జారీచేసే ముందు టెలికం సంస్థలు బయోమెట్రిక్ గుర్తింపు తీసుకోవటం తప్పనిసరి చేసింది. ఇంటర్నెట్ ఆధారంగా పనిచేసే ఓటీటీ యాప్స్, వాట్సాప్, టెలిగ్రాం, డిజిటల్ పేమెంట్, వీడియో స్ట్రీమింగ్ యాప్స్, గూగుల్ మీట్.. మొదలైవాటికి బిల్లు నుంచి మినహాయింపు ఇచ్చింది. వీటికి కేంద్ర ఐటీ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నది. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని నిర్దేశిత దేశాలకు చెందిన టెలికం పరికరాలు, యంత్రాలు వాడకుండా కేంద్రం అడ్డుకోవచ్చు. ప్రతిపాదిత టెలికం బిల్లుపై రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా కేంద్రం ‘మనీ బిల్లు’గా తీసుకురావటంపై బీఎస్పీ ఎంపీ రితేష్ పాండే అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం..

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి








**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని అన్నారు.ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, రోడ్లు భవనాలు, డబల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలుపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ క్రింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ క్రింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీ తో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా, ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి, భూసేకరణకు, రైతులతో మాట్లాడతానని, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్ లు పునః పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో విధులకు హాజరు అవుతున్నది, పనిచేయు స్థలంలో ఉంటున్నది నివేదిక ఇవ్వాలన్నారు. 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కల్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని, వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని, సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని, ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, రెవిన్యూ, భూ, అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# విచారణకు నేను సిద్ధం

**- అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి సవాల్**

**-నాపై ఫిర్యాదు చేసిన ఆరోపణలపై నేను సిద్ధంగా ఉన్నాను**

**-నిజాలు నిగ్గు తేల్చుదానికి లైడిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్. చంటి క్రాంతి కిరణ్**

**-వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి పవన్**



**మెదక్ బ్యూరో/ అందోల్/ డిసెంబర్ 18( అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని టెక్మాల్ మండల పోలీస్ స్టేషన్ లో దళిత బంధు లో కమీషన్లు తీసుకున్నానంటూ తనపై ఒక వ్యక్తి పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్టు నిన్న నే నా దృష్టికి వచ్చింది. ఈ ఫిర్యాదు రాజకీయ కుట్ర, అయినప్పటికీ ఆరోపణలపై విచారణకు నేను సిద్ధంగా వున్నాను. అని అన్నారు అయితే నిజాలు నిగ్గుతేల్చుడానికి 'లై" డిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని దానికి నేను సిద్దాంగా ఉన్నానని కూడా తీయజేశారు . . తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తి కి కూడా లై డిటెక్టర్ పరీక్షలు నిర్వహించి ఫిర్యాదులోని వాస్తవాన్ని ఫిర్యాదు వెనకాల ఉన్న కుట్ర ను ఛేదించాలని పోలీస్ లను కోరుతున్నాను. ఆందోల్ నియోజకవర్గంలో దామోదర రాజనర్సింహా చేస్తున్న అరాచకాలకు ఈ ఫిర్యాదు పరాకాష్ట. తప్పుడు కేసు లతో మా కార్యకర్తలను వేధిస్తున్నాడు. అని అన్నారు మా కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయిస్తున్నాడు. బి ఆర్ ఎస్ మహిళ కార్యకర్తల ఇళ్లలోకి జోరబడి వారిపై కోడి గుడ్లతో దాడి చేయిస్తున్నరు. నాయకుల ఇళ్ల పైకి టపాసులు విసురుకుంటు వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు, అని తెలిపారు కార్ల కింద టపాసులు పేల్చుకుంటు దామోదర అనుచరులు రాక్షస ఆనందం పొందుతున్నారు. ఒకప్పుడు ఇలాంటి పరిస్థితి రాయలసీమ ఫ్యాక్షన్ గ్రామాల్లో మాత్రమే ఉండేది. ఇప్పుడు మా ఆందోల్ లో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి కనబడుతుంది. కొత్తగా ప్రభుత్వం ఏర్పడి పదిహేను రోజులు గడవక ముందే మంత్రి గా అన్ని స్థాయిల్లోని అధికారులను బెదిరింపులతో తమదారిలోకి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అని మండి పడ్డారు పోలీస్ అధికారులను సైతం దామోదర బెదిరిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం ప్రశాంతంగా పనిచేసుకొని పరిస్థితి ని దామోదర తీసుకొచ్చాడు. గ్రామాల్లో రాజకీయంగా ఆయనకు దీటుగా నిలబడ్డందుకే తప్పుడు ఆరోపణలతో కేసు లు పెట్టిస్తున్నాడు. అని తెలిపారు జీతం మీద మాత్రమే ఐదేళ్లు గడిపిన చరిత్ర నాది. నేను ఎలాంటి వాన్నో నాతో కలిసిన ప్రతి ఒక్కరికి తెలుసు. రాజకీయంగా బదనాం చేయడమే లక్ష్యంగా కొందరిని లోబరుచుకుని, ప్రలోభపెట్టి దామోదర దిగజారి రాజకీయాలు చేస్తున్నారు. నిష్పక్షపాత విచారణ జరగాలని నిజాలు నిగ్గుతేలాలని డిమాండ్ చేశారు

# కార్మికుల పక్షాన కొట్లాడే యూనియన్ ఐఎన్టియుసినీ గెలిపించండి

**కార్మిక లోకానికి రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పిలుపు.**





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:**

రామగుండం నియోజకవర్గంలో తన గెలుపులో కార్మికుల కృషి అభినందనీయమని కార్మికులకి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలను పంచుకోవడంలో ముందుంటానని ఎలాగైతే తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టా రో అదే విధంగా కార్మికుల పక్షాన కొట్లాడే యూనియన్ ఐ ఎన్ టి యు సి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మిక లోకానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.ఆర్ జి-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఆర్జి 2 లోని ఓసిపి త్రీ యందు ఏర్పాటుచేసిన కార్మికుల కృతజ్ఞత సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ లు మాట్లాడారు.అనంతరం ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం పై నమ్మకంతో రిలే బి షిఫ్ట్ నుంచి దాదాపు 200 మంది ఆపరేటర్లు ఐఎన్టీయూసీలో చేరారు.వారికి సెక్రటరీ జనరల్ ప్రసాద్ కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అక్రమ్,అక్బర్ ఆలీ,శంకర్ నాయక్, వికాస్ కుమార్ యాదవ్,సంపత్ రెడ్డి,పైడిపల్లి ప్రభాకర్ ,భీమిని సత్యనారాయణ,ఎట్టం కృష్ణ,మహంకాళి స్వామి,బొంతల రాజేష్,మారెల్లి రాజిరెడ్డి,కొంగర రవీందర్,గుండేటి రాజేష్,మార్కండేయ,దశరథం, ఆకుల రాజిరెడ్డి,అంబిడి రాజిరెడ్డి,సలిగంటి రాములు, మాతంగి రాయమల్లు,రాగిశెట్టి వెంకన్న,ఉమేష్ , తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాకాల సరస్సు పూర్తి ఆయకట్టుకు రబీ తైబంది ఖరారు

## చీఫ్ ఇంజనీర్ (సి ఈ )తో మాట్లాడిన ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ అక్షర న్యూస్/**

నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు ఆయకట్టు రైతులతో ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల విజ్ఞప్తి మేరకు పాకాల సరస్సు ఆయకట్టుకు పూర్తి స్థాయి సాగునీరును అందించేందుకు తైబందిని ఖరారు చేయడం జరిగిందినర్సంపేట నియోజకవర్గ రైతన్నలకు పెద్ద దిక్కుగా ఉన్న పాకాల సరస్సు కింద ఉండబడే రైతన్నలకు పూర్తి ఆయకట్టుకు సాగునీటిని అందజేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు ప్రస్తుతం పాకాల సరస్సులో ఉన్న 22.9 ఫిట్ల నీటితో పాటుగా దేవాదుల పైప్ లైన్ ద్వారా పాకాల సరస్సులోకి నీటిని పంపింగ్ చేసి పూర్తిస్థాయిలో సాగునీటిని అందజేయడం కోసమై సి ఈ విజయ్ భాస్కర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి చర్చించడం జరిగింది పాకాల సరస్సు కింద ఉన్న ఐదు ప్రధాన కాలువైన సంగెం కాలువ , జాలుబంధం కాలువ , తుంగభంధం కాలువ , పసునూరు కాలువ , మాటు వీరారం కాలువ అయిన ఈ ఐదు కాలువల ద్వారా పూర్తిస్థాయిలో ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయడం కొరకై నీటిపారుదల రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతు సంఘాల ప్రతినిధులతో సాధ్యాసాధ్యాలపై చర్చించి అంతిమంగా పూర్తిస్థాయి ఆయకట్టుకు తైబందిని ఖరారు చేయడం జరిగింది

పాకాల పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తే ప్రతి రోజుకి 450 క్యూసెక్కులు సరస్సు నుంచి విడుదల చేయవలసి వస్తుంది దేవాదుల పైప్ లైన్ ద్వారా ప్రతిరోజు రెండు మోటార్లు నడిస్తే 300 క్యూసెక్కుల నీటిని సరస్సులోకి చేరుతాయని అధికారులు వివరించడం జరిగింది తద్వారా పూర్తిస్థాయి ఆయకట్టుకు నీళ్లు అందించడానికి సాధ్యమైతుందని అన్నారు కాబట్టి ఆయకట్టు కింద ఉన్న కాలువలను తక్షణమే మరమ్మత్తులు చేయవలసిందిగా ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది అంతేకాకుండా రబి సాగుకు సంబంధించిన సాగునీటిని పాకాల సరస్సు నుండి జనవరి 5వ తేదీన కాలువలకు నీరు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందిఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఈ ఈ సల్మాన్ రాజు , డి ఈ రమేష్ బాబు , ఏ ఈ ఖానాపూర్ ఎమ్మార్వో ఆర్డీవో,కార్యాలయ ఏవోలు,ఎంపీటీసీలు , మండల స్థాయి మాజీ ప్రజాప్రతినిధులు , ఐదు కాలువల ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారులి

# తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్,టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోడా.తుమ్మల యుగేందర్ కు వినతి పత్రం



**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : మంత్రివర్యులైన తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డా.తుమ్మల యుగేందర్ ని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ మరియు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు . ప్రైవేట్ కేజీ టు పీజీ విద్యాసంస్థల్లో పని చేస్తున్నటువంటి ప్రతి టీచింగ్ స్టాఫ్ మెంబర్ కి ప్రభుత్వము గుర్తింపు కార్డులను ఇవ్వాలని , వారి సర్వీస్ ను కూడా పరిగణలోకి తీసుకోవాలి , ప్రతి టీచింగ్ స్టాఫ్ మెంబర్కి 10 లక్షల వరకు ప్రభుత్వము హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని , ప్రతి టీచింగ్ స్టాఫ్ మెంబర్కి కనీస వేతనాన్ని అమలు చేయాలని , పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి . ప్రైవేట్ కేజీ టు పీజీ విద్యాసంస్థల్లో పని చేస్తున్నటువంటి అధ్యాపకుల పిల్లలకు ప్రైవేటు స్కూల్లో , కాలేజీల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని , అర్హులైన ప్రతి అధ్యాపకునికి ఇంటి స్థలంతోపాటు డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని , రాష్ట్రంలో 7లక్షల 50వేల మంది ఉన్న ప్రైవేటు, గెస్ట్ అధ్యాపకుల కొరకు ఆపత్కాల పరిస్థితులు ఏర్పడినప్పుడు వారి సంక్షేమం కొరకు 500 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు . తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ 2006 లో ప్రారంభించిన నాటి నుండి అధ్యాపకుల సమస్యలు గత పాలకులకు తెలియజేశాము , తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మేమందరము కీలకపాత్ర పోషించాము . రాష్ట్ర ఏర్పాటు తరువాత

ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వ ఏర్పాటుకు మావంతు కృషి చేసి అండగా నిలిచాము . తెలంగాణ రాష్ట్ర సమితి మేము అనుకున్న విధంగా మా యొక్క సమస్యలను తీర్చలేకపోయిందని అన్నారు . ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ రావాడానికి మావంతు కృషిగా ఐకమత్యంగా మా అసోసియేషన్ తరుపున మద్దతు తెలిపాము . ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మిస్తారని మా ప్రగాఢ నమ్మకం అందులో భాగంగా ప్రజల కలలని సాకారం చేస్తూ అందులో భాగమైన మా అసోసియేషన్కి కూడా సహకరిస్తారని నమ్ముతూమా యొక్క విన్నపాలు విన్నవించుకోవడం జరిగిందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా డా. తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ తప్పకుండా ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ మరియు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పర్సా రమేష్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్తికొండ శ్రీనివాస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ రావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయల వెంకట్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు డివిజన్ ప్రెసిడెంట్ జిట్టబోయిన మల్లేష్ , జనరల్ సెక్రటరీ కోసూరి శ్రీనివాస్ గౌడ్ , ఫైనాన్స్ సెక్రటరీ పివిఎన్డి ప్రమోద్ కుమార్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు.

**అన్నివేళలా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, అండగా ఉంటా.**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**

**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 18, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలో పరకాల, పరకాల మున్సిపాలిటీ, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, జి డబ్ల్యూ ఎం సి, సంగెం మండలాల బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలతో దామెర మండల కేంద్రంలోని ఏ.ఎన్.ఆర్.గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించింది. పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాను. ప్రజా తీర్పును గౌరవిస్తున్నా. రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దాం. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూద్దాం. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు పాదాభివందనం. పరకాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు.పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను, పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో అండగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్కు ఒడిదొడుకులు కొత్తకాదని, రానున్న రోజుల్లో పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోదామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, పోరాటాలు కొత్త కాదని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేయాలి

## -ఎంపీడీఓ సాయి ప్రకాష్

గద్వాల జిల్లా/అయిజ మండలం/డిసెంబర్18/అక్షరం న్యూస్:-మండల పరిధిలో నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేయాలి ఎంపీడీఓ సాయి ప్రకాష్. అయిజ మండలం ఉప్పల గ్రామ నర్సరీ ని ఎంపిడిఓ సాయి ప్రకాష్ పరిశీలించి పనులను వేగవంతంగా చేయాలని మరియు ఉదయము మరియు సాయంత్రము రెండు పూటల నీళ్లు పట్టాలని,నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేయాలని పంచాయతీ సెక్రటరీ తులసి కుమార్ మరియు వనసేవకునికి ఆదేశించనైనది.



# "ఏపీవై " పథకం సంగతేమిటీ?..

**నిధుల వివరాలు వెల్లడించండి..**
**సభ్యుల సంఖ్య పెరుగుదలకు కేంద్రం వద్ద ఉన్న ప్రతిపాదనలు, ప్రోత్సహకాలు ఏమిటి ?**
**మంత్రి సమాధానంపై ఎంపీ నామ తీవ్ర అసంతృప్తి..**
**లోక్ సభలో అటల్ పెన్షన్ యోజన పథకంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన....**
**బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**
న్యూఢిల్లీ / హైదరాబాద్ / అటల్ పెన్షన్ యోజన పథకం ( ఏపీవై ) అమలులో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయమై ఆయన సోమవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన పథకానికి నిధులు ఏ మేరకు సమకూరుస్తుందో , లేదో తెలియజేయాలని రాష్ట్రాల వారీగా ఇవ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, సమగ్ర సమాచారం తెలియజేయాలని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ పథకానికి కేటాయించిన నిధుల వివరాలను రాష్ట్రాల వారీగా వెల్లడించాలన్నారు. పథకం కింద కనీస పెన్షన్‌ను పెంచడానికి, ఎక్కువ మంది సభ్యులు చేరి, ప్రయోజనం పొందేలా ప్రోత్సహించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా? అని ఎంపీ నామ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయితే 2021 -2022 - 2023 లలో పథకానికి ప్రభుత్వ కో కంట్రిబ్యూషన్ నిధులు కేటాయించలేదన్నారు. అలాగే పెన్షన్ ఆస్తుల మధ్య అంతరాన్ని పూడ్చేందుకు ఉద్దేశించిన గ్యాప్ ఫండ్ కు కూడా నిధులు కేటాయింపు చేయకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని నామ అన్నారు. పెన్షన్ సబ్ స్క్రిప్షన్ మొత్తాన్ని పెంచడానికి ఏమైనా చర్యలు



తీసుకున్నారా? అని అడిగారు.రాష్ట్రాల వారిగా పథకం వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఎంపి నామ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులు ఎంచుకున్న ఆధారంగా కనీస హామీ పెన్షన్ ను అందిస్తున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ భగవత్ కరద్ ఈ సందర్భంగా సమాధానం ఇచ్చారు. పథకానికి సంబంధించిన కో కంట్రిబ్యూషన్ నిధులు, బ్యాంకులకు ప్రోత్సహాక చెల్లింపులు చేస్తున్నట్లు చెప్పారు. వేరే చట్టబద్ద సామాజిక భద్రతా పథకంలో సభ్యులు కాని వారిని, ఆదాయపు పన్ను కట్టని అర్హత ఉన్న వారిని ఇందులో సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు స్వీకరణ

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్18/అక్షరం న్యూస్:-మండల పరిధిలో
గెస్ట్ లెక్చరర్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు స్వీకరణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్. వడ్డేపల్లి మునిసిపాలిటీ కేంద్రం శాంతినగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 24 విద్యా సంవత్సరానికి బోధించుటకుగాను అర్హత గల గెస్ట్ లెక్చరర్ కెమిస్ట్రీ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఇతరులకు 55% ఉత్తీర్ణత కలిగి ఉండి పిహెచ్ డి,నీట్,సెట్ అర్హత కలిగి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీ గురువారం సాయంత్రం 05.00 గంటల్లోగా దరఖాస్తు లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాంతి నగర్ లో సమర్పించాలని తెలిపారు. 22వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు యంఏఎల్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల్ లో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ కి ఒరిజినల్ సర్టిఫికెట్ లతో హాజరుకాగలరు ఒక ప్రకటన లో తెలిపారు...
111

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జిఎం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గా నూతనంగా పదవీ బాధ్యతలను చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని సోమవారం ఆర్జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ నెల 23 న సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణము నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక ను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జీ ఎం జీ. రఘు పతి,ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల సొంతింటి కల అమలు కోసం కృషి చేస్తా -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:**
సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కాకుండా చూస్తామని అలాగే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అండర్ గ్రౌండ్ మైనింగ్ గనులను ఏర్పాటు చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ మేరకు రామగుండం సింగరేణి ఏరియా ఓసిపి త్రీ కృషి భవన్ లో ఐఎన్ టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.ముందుగా 8వ కాలనీలో కార్పొరేటర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి శాలువలతో సన్మానించారు.అనంతరం కృషి భవన్ లో సింగరేణి కార్మికులను కలిసి సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూకేసీఆర్ ప్రభుత్వం సింగరేణి సంస్థ ను అప్పుల పాలు చేసిందని రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారాని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుతో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.అలాగే కార్మికుల సొంతింటి కల అమలు కోసం కృషి చేస్తామని,కోల్ బెల్ట్ ప్రాంతంలో సిమెంట్ కర్మాగారాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.తన గెలుపుకు సహకరించిన కార్మిక వర్గానికి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు.



## షష్టి జాతర ప్రారంభం..

**ఆలయ అర్చకుని ఇంటి నుండి బయలుదేరిన షష్టి బోనం.**
**షష్టి బోనానికి మంగళహారతులు ఇస్తున్న పట్టణ మహిళలు.**
**డప్పు సప్పులతో కోలాహలంగా జాతర ప్రారంభం.**





**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 18, అక్షరం న్యూస్.**
పరకాల ప్రముఖ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో సోమవారం నుండి షష్టి జాతర ప్రారంభమైంది. ఎన్నో సంవత్సరాల చరిత్ర గల కుంకుమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులు షష్టి జాతర ఘనంగా ఆలయ అర్చకులు నిర్వహిస్తారు. ఈ జాతరకు పరకాలనే కాకుండా చుట్టుపక్కల ఉన్న మండలాలు జిల్లాల నుండి తరలివచ్చి మొక్కులు సమర్పించుకోవడం ఆనవైతిగా వస్తుంది. సోమవారం ప్రారంభమైన షష్టి జాతర మొదటగా ఆలయ వంశానిగత అర్చకులు కొమ్మలపల్లి నాగభూషణ శర్మ ఇంటి నుండి షష్టి బోనం బయలుదేరి ఆలయానికి చేరుతుంది. షష్టి బోనం బయలుదేరిన నుండి పరకాల పట్టణ మహిళలు మంగళహారతులతో బోనానికి స్వాగతం పలికారు. పుర వీధిలోనుండి ఊరేగింపుగా వస్తున్న బోనానికి పుర ప్రముఖులు ,ప్రజలు స్వామివారి బోనానికి నమస్కరిస్తూ అంగరంగ వైభవంగా తోడుకొని ఆలయానికి విచ్చేస్తున్నారు. డప్పు సప్పులతో కోలాటాలతో పట్టణమంతా పండుగ వాతావరణంగా ఆలయానికి చేరుకొని ఆలయంలో షష్టి బోనం ఇవ్వడంతో పండుగ ప్రారంభమవుతుంది.

## దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టూరిజం ఫుడ్ ఫెస్టివల్



**మెదక్, బ్యూరో, హత్నూర ,డిసెంబర్,18( అక్షరం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం టూరిజం టీచర్ అశ్విని ఆధ్వర్యంలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ జరుపుకున్నారు ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలు తయారుచేసి అందరికి రుచి చూపించి హౌరా అనిపించారు విద్యార్థులు చదువు తో పాటు ఆటలతో పాటు వంటకాలతో వారి విశిష్టత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందర్ప జీవశాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు ఉపాధ్యాయులు సాయి ఉపాధ్యాయురాలు దీపిక పిటి రామరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం..

**వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్ రావు**

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**
అన్నం పరబ్రహ్మ స్వరూపం అటువంటి అన్నాన్ని వృధా చేయకుండా ఇతరులకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ సమీపాన లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పైడిమర్రి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు. రైతులు ఎన్నో ప్రకృతి వైపరీత్యా లను ఎదుర్కొంటూ ధాన్యం పండిస్తున్నారని వారి శ్రమను వృధా చేయకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, గజ్జల కృష్ణమూర్తి, పైడిమర్రి శ్రీనివాసరావు, సైదా, పమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..







**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**
అనుభవాలు ఆణిముత్యాలు అవి నేర్పేవి జీవిత సత్యాలు అటువంటి అనుభవం కలిగినటువంటి ఎంతో కాలం సేవ చేసి పదవీ విరమణ పొందినటువంటి పెన్షనర్స్ కు సన్మానం చేయటం ఆనందదాయకమని లైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవనము నందు పెన్షనర్స్ కు నిర్వహించిన సన్మాన కార్యక్రమం నందు మాట్లాడుతూ పెన్షనర్స్ వారి యొక్క అనుభవాలను భావితరాలకు తెలియజేయాలని తద్వారా ఎన్నో విషయాలను కొత్త తరం వారు తెలుసుకుంటారని ఆ విధంగా బంగారు భవిష్యత్తు ఏర్పాటుకు దోహదం చేసిన వారు అవుతారని ఆయన మాట్లాడినారు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కు ఎటువంటి కార్యక్రమాన్ని అప్పగించినప్పటికిని దాన్ని పూర్తిస్థాయిలో ఫలితం సాధించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. సంఘ బాధ్యులు మాట్లాడుతూ నూతనంగా ఉద్యోగాల్లో చేరే వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, శీలం పిచ్చిరెడ్డి, మరికంటి రాంగోపాల్ చెరుకూరి శ్రీనివాసరావు పెన్షనర్స్ సంఘ రాష్ట్ర కార్యదర్శి శరత్ ,మండల బాధ్యులు చిన్నయ్య సూరి, పైడిమర్రి సత్యనారాయణ, కొత్త జగన్నాథం, చల్లా కృష్ణారావు మహిళా పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం...

**-ఆర్టీసీకి రూ. 375 కోట్ల నిధులు విడుదల**
**-మంత్రికి పలువురి అభినందనలు**







**హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 18(అక్షరం న్యూస్)**
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులుగా హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. మొదటగా మంత్రి తన ఛాంబర్ లో పూజా కార్య క్రమాలు నిర్వహించారు. వేద పండితులు మంత్రి పొన్నం కు ఆశీర్వచనాలు అందించారు. మంత్రి పొన్నం మొదటగా ఆర్టీసీ ఫైల్ పై రూ. 375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటి సంతకం చేశారు. మంత్రి తో రవాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణీ ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసి కి మూడవ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ. 375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. అలాగే కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పండు బాబు కుటుంబానికి రూ 1 లక్ష పరిహారం కు సంబంధించిన ఫైల్ పై మంత్రి సంతకం చేశారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ తో పాటుగా ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఉన్నారు.
-మంత్రి పొన్నం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో..
మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కవంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం, మాజీ ఎంపీలు మదియాష్కి మైనంపల్లి హనుమంతరావు, బలరాం నాయక్ అంజన్ కుమార్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎసిసి సెక్రటరీలు రోహిత్ చౌదరి, విష్ణునాథ్ తదితరులు ఉన్నారు. సచివాలయం లో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 18 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన కాపరవేణి దేవయ్య తన ఇంట్లో ప్రమాదవ శాత్తు కింద జారిపడాటంతోకరీంనగర్లోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయం అవడం వలన రక్తం గడ్డ కట్టిందని హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించడంతో, హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అక్కడ వైద్యులు తలకు ఆపరేషన్ చేశారు.నాలుగు రోజుల నుండి చికిత్స చేస్తుండగా పరిస్థితి వికటించి మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పూలతో ప్రేమగా...

శాలువాలు...బొకేలతో శీనన్నకు శుభాకాంక్షలు..
ఉమ్మడి జిల్లా నుంచి తరలొచ్చిన ప్రజానీకం..
జనసందోహంతో కిక్కిరిసిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం..









**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ఖమ్మం నగరంలోని ఆయన గుమ్మంలో తొలిసారిగా అడుగుపెట్టిన మంత్రి పొంగులేటికి ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఘనస్వాగతం పలికింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాకు విచ్చేసిన శీనన్నకు శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. పూల మొక్కలను ప్రేమతో అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఉ న్నతస్థాయి వర్గానికి చెందిన వారు మొదలు సామాన్య ప్రజానీకం వరకు ప్రతి ఒక్కరూ శీనన్నను కలిశారు. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారు చేసిన చిరు సత్కారాలను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆదరాభిమానాలే తనకు ఉన్నత పదవి వరించేలా చేసిందని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ఉదయం 06.30గంటల నుంచి మొదలైన తాకిడి మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా కొనసాగింది. శీనన్నను కలిసేందుకు వచ్చిన వాహనాలు క్యాంపు కార్యాలయం బయట బారులు తీరాయి.



## ప్రభుత్వ విప్ అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

ఇటీవలే తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వెల్గటూర్ మండల పాత్రికేయులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్గటూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పాత్రికేయులు ధర్మపురి శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని,పాత్రికేయుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పాత్రికేయులు వైద్య వెంకటేష్,తిప్పర్తి చంద్రమౌళి,తిప్పర్థి పురుషోత్తం,నారాయణ స్వామి,గాలిపెల్లి నరేష్,కర్నాల నాగరాజు,రాపాక మహేందర్,బందెల నరేష్,శ్రీనివాస్, సిరంగి లక్ష్మణ్,గుంత సంతోష్,నరెందుల మోహన్,తదితరులు పాల్గొన్నారు.




## ఉత్సాహంగా కబడ్డీ ఎంపిక పోటీలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 18 (అక్షర న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో జోనల్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ ఎంపిక పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించగా, సుమారు 40 మంది కబడ్డీ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 24 న హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ జోనల్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో కబడ్డీ జోన్ గౌరవ అధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, కబడ్డీ జోన్ అధ్యక్షుడు సంపత్ రావు, కార్యదర్శి సునీల్ కుమార్, కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎల్కపల్లి శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు అజ్మీర సర్దార్, కృష్ణమూర్తి, మల్లేశం, రాణి, స్టాలిన్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు ఉమా తదితరులు ఉన్నారు.

## వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి కి ఘన సన్మానం..




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంజీవరెడ్డి కార్యాలయంలో ఈరోజు జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుపువ్వాళ్ల దుర్గాప్రసాద్ వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి కి నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసంగత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలను టిఆర్ఎస్ పార్టీకి ఎదురు నిలబడి కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ఎన్నో పోలీసు స్టేషన్ నందు కేసులు ఎదుర్కొని శ్రమించినందుకు పార్టీ విధేయుడుగా గుర్తించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,ఖమ్మం పట్టణ అధ్యక్షులు జావిద్ పిపిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు సమక్షంలో శాలువా తో సత్కరించారు.

## ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల ఆందోళన.



- రైతుల ఆవేదన అధికారులకు పట్టదా....?

**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:-**

ఆరుగాలం కష్టపడి ఎన్నో వ్యయ ప్రాయసాలకోర్చి ఎండనక వాననక పంటను పండించి వ్యవసాయ మార్కెట్ కు ధాన్యాన్ని తరలిస్తే తమ పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలేదని సోమవారం నాడు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాగు వ్యయం ఏటేటా పెరుగుతుందని పంటల సాగు గిట్టుబాటు కాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు,పురుగు మందుల ధరలు, కార్మికుల కూలీలు,వరి కోత మిషన్ల కిరాయిలు విపరీతంగా పెరిగాయన్నారు. మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలను చవిచూస్తున్నామన్నారు. వీటన్నింటినీ తట్టుకుని పంటను పండించి ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే అధికారులు,మార్కెట్ వ్యాపారులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల క్రితం వరి ధాన్యానికి అత్యధిక మద్దతు ధర ఉండేదని కానీ నేడు క్వింటాల్కు 200 నుంచి 300 రూపాయలు తగ్గించడం దారుణమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల పొట్ట కొట్టడం వ్యాపారులకు పరిపాటిగా మారిందన్నారు. మరో పక్క వ్యాపారులు కొన్న ధాన్యానికి నగదు రూపంలో కొనుగోలు చేస్తే కటింగ్ పేరుతో దోపిడీలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులపై అలాగే మార్కెట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు వేడుకున్నారు...

## జైపూర్ పవర్ ప్లాంట్ లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి



### సీఎంను కోరిన చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్

**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు18,(అక్షరం న్యూస్):**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల సింగరేణి బొగ్గు సంస్థకు చెందిన జైపూర్ పవర్ ప్లాంట్ ఇంకా గనుల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆ క్రమంలో చూస్తే..ఆ సింగరేణి పవర్ ప్లాంట్,గనులలో స్థానికులకు,ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పించాలని ఆ రోజు సీఎంకు వినతి పత్రం సమర్పించారు. అయితే పెద్దపల్లి ఎంపీగా వివేక్ వెంకటస్వామి తాను ఉన్నప్పుడు స్థానికులకు సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఆ బొగ్గు సంస్థలో కాంట్రాక్ట్ బేసిక్ లో ఉద్యోగాలు ఇవ్వాలని తీసుకొచ్చిన ఆ జీవోను గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




రాజన్న సిరిసిల్ల/గంభీ రావు పెట్/డిసెంబర్-18(అక్షరం న్యూస్)

20 ఏండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభవం.

గంభీరావు పెట్ మండలము లింగన్నపేట్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరం లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయత సమ్మేళనం ఘనంగా నిర్వహించారుఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగి పోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ,వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవా న్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని,విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురు వులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నాలుగో సారి చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సాక్షి వెంకట్

-ప్రధాన కార్యదర్శి ఎంపికైన సంతోష్ వర్మ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ డిసెంబర్ 18**

చర్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నాలుగోసారి మోతుకూరి చిన్న వెంకటేశ్వర్లు (సాక్షి వెంకట్) ఎంపిక కాగా ప్రధాన కార్యదర్శిగా కాకర్లపూడి సంతోష్ వర్మను ఎన్నుకున్నారు. మండలంలోని పెద్దమీడిసిలేరు సమీపంలో గల తాలిపేరు ప్రాజెక్టు వద్ద సోమవారం జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన మోతుకూరి చిన వెంకటేశ్వర్లు (సాక్షి వెంకట్) కాకర్లపూడి సంతోష్ వర్మ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జర్నలిజాన్ని కొనసాగించడం అంటే సాహసం చేయడమేనని ప్రెస్ క్లబ్ లోని సహచర మిత్రులందరూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి స్థానిక సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు మరింతగా చొరవ చూపాలని కోరారు. ఏజెన్సీలో జర్నలిస్టులు సమస్యలను ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల శేషగిరి (ఈనాడు), కోనూరి రుద్ర కుమార్ ర (వార్త) దారిశెట్టి శ్రీనివాస్ (ఎన్ హెచ్) జి.రామలక్ష్మణ్ (అక్షరం న్యూస్) సాగర్ (ఎన్ 99) కడెం సంపత్ కుమార్ నాయుడు (నేటికేసరి) అప్పారావు (వాస్తవం) నల్లూరి ఉదయభాస్కర్ చౌదరి ( నవభారత్) తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసెక్టమి పై అపోహలు వద్దు



### వంగర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 18 (అక్షరం న్యూస్):**

వ్యాసెక్టమి పై అపోహలు వద్దని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ స్పష్టం చేశారు. సోమవారం వంగర ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ అధిక జనాభా అనేక అనర్థాలకు మూలమని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి నూతన అధ్యాయానికి నాంది పలుకుదామన్నారు. ఈ శిబిరంలో 31 మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఇందులో సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ యాకూబ్ పాషా, డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, సహాయకులు కె.ఎల్.ఎన్ స్వామి, మాధవరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరిగేలా చొరవ చూపండి



-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు సిఐటియు వినతి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి బృందం సోమవారంన సచివాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. . ఈ సందర్భంగా సింగరేణి మొదటి సమీక్షలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావించినందుకు సిఐటియు ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, కోలిండియా వేతనాల అమలు, జీఓ నెం.22పై సింగరేణి యాజమాన్యం గత రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లింపు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రమైన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) అందజేసి వివరించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, ఇతర సమస్యల పరిష్కారానికై చొరవ చేయాలని వారికి విజ్ఞప్తి చేసింది. సిఐటియు వినతి పత్రంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిఐటియు ప్రతినిధి బృందానికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు కొత్తకొండ అర్చకుల వేద ఆశీర్వచనం



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 18 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు సోమవారం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ కు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో వారిని ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, రాజయ్య, శ్రీకాంత్, రవి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/డిసెంబర్-18(అక్షరం న్యూస్)**

ముస్తా బాద్మండల కేంద్రం కు చెందిన డో క్క శేఖర్ చుట్టూ పక్కల గ్రామాల నుంచి పిడీ ఎస్ బియ్యం కొనుగోలు చేసి అతని వద్ద నుండి 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. . ఈ మేరకు విచారణ ప్రారంభించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఒక ప్రకటన లో తెలిపారు.

# ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**- ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు**
**- మంథని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ -18 అక్షరం న్యూస్:** ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథనిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నామని, ఆ ఏసు ప్రభువు దీవెనలతో ప్రజా ప్రభుత్వం వచ్చిందని, పేదల సంక్షేమం కోసం ఇచ్చిన 6 గ్యారెంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆ ప్రభువు ఆశీస్సులతో విజయవంతంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునే శక్తి ఆ ప్రభువు మాకు అందించేలా ప్రార్థించాలని మంత్రి పాస్టర్లను కోరారు. అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా మంత్రి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘం పెద్దలు, మహిళలు, క్రిస్టియన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం నిత్యం నిర్బంధాలతో పాలన సాగించింది

**- సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన గళం విప్పుతా కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.18/ అక్షరం న్యూస్ :** సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన చట్టసభలో గళం విప్పుతానని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. స్థానిక శేషగిరిభవన్ నందు సోమవారం జరిగిన సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో అయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కార్మికుల హక్కులు, కనీస వేతనాలు అమలుకు నోచుకోలేదని, నిత్యం నిర్బంధాలతో పాలనా సాగించారని విమర్శించారు. కార్మికచట్టాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంటే పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. క్రమబద్దీకరణ హామీని అమలుచేయలేకపోయారని, కేంద్ర నిర్ణయాలను అమలుచేస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటురంగంగా మార్చివేస్తున్నారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యధికమంది కార్మికులు తనపై నమ్మకంతో చట్టసభకు పంపారని, వారి ఆశయాలకు అనుగుణంగా సమస్యల పరిస్కారం, చట్టాల అమలుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కూనంనేనిని శాలువాలు, పూలమాలలు, బొకేలతో సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, కంచర్ల జమలయ్య, రామకృష్ణ, అమర్నాథ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకోసం సమిష్టిగా పనిచేయాలి

**- నాకు అభినందనలు తెలిపిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అభినందనలు ఎమ్మెల్యే : కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.17/అక్షరం న్యూస్ :** శాంతి భద్రద్రతలు కాపాడడంకోసం, ప్రజా సమస్యల పరిస్కారంకోసం సమిష్టిగా పనిచేద్దామని , అధికార యంత్రంగం, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తన నివాసంలో సోమవారం కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలిసు అధికారి అబ్దుల్ రేహమాన్, పలువురు సిఐలు, ఎస్సైలు కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొత్తగూడెం మున్సిపల్ ఛైర్పర్సర్ కాపు సీతా లక్ష్మి, పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులు కూనంనేని పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. సమస్యలపై స్పందింస్తూ త్వరితగతిన పరిష్కరించేందులు అధికారులు, ప్రజా ప్రతినిధులు భాద్యతగా తీసుకోవాలని కోరారు. తనకు అభినందనలు తెలిపిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, కంచర్ల జమలయ్య, కె. రత్నకుమారి తదితరులు వున్నారు.



# సర్టిఫికెట్లు కోసం లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దు

**- ఈ నెల 21వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం**
**- అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందచేయాలి అదనపు కలెక్టర్ డాక్టర్ : రాంబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్:** అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రగతి నివేదికలు అందచేయు అంశంపై, అలాగే వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని మండలాల తహసిల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించనున్న సందర్భంగా ఆయా శాఖల వారిగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేదీన కేంద్రప్రభుత్వ పథకాలు అమలుపై ఉదయం 10 గంటలకు డిప్యూటి సెక్రటరి, జిల్లా అధికారి రవి ప్రసాద్ ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే ఆయా శాఖల అధికారులకు సమావేశం నిర్వహణ సమాచారం అందించడం జరిగిందని, తప్పని సరిగా హాజరు కావాలని చెప్పారు. తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ఉన్న ధృవీకరణ పత్రాలు జారీకి చర్యలు చేపట్టాలని చెప్పారు. సర్టిఫికేట్లు కొరకు లబ్టిదారులను కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డిఆర్ఓ అశోక్‌చక్రవర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలకు పూర్వవిద్యార్థుల వితరణలు

**కరీంనగర్ /చిగురుమామిడి/ డిసెంబర్ 18 ( అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కు అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు స్వరూప, కాశివిశ్వనాథ్ రెడ్డి, పాఠశాలలో స్టేజి కిరేకుల షెడ్డు, విద్యార్థుందరికీ స్కూల్ బ్యాగులు, వాటర్ ప్యూరిపికేషణన్, ఒక కంప్యూటర్ ,ఉమా దేవి, స్టేజ్ కు సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించారు. అదేవిధంగా రంగారెడ్డి 5000 రూపాయల సంబంధించిన ఆట వస్తువు అందించారు. తాటిపల్లి ఈశ్వరయ్య రిటైర్డ్ రెవిన్యూ డివిజనల్ అధికారి భారత రాజ్యాంగం పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. మరియు గంగిషెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జ్ఞాపకార్థము వారి కుమారుడు గంగిషేట్టి జగదీశ్వర్ ఉపాధ్యాయుడు 10 వ తరగతి విద్యర్తులకు పరీక్ష ప్యాడులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రద, సర్పంచ్ స్వరూప, ఎస్ఎంసి చైర్మన్ ఎండి ఉస్మాన్ పాషా, ఏఈ కొడకండ్ల కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ సతీష్, పూర్వ విద్యార్థులు సత్యనారాయణ రెడ్డి, పర్శయ్య, ఈశ్వర్, లక్ష్మణ్ చారి, ఉపాధ్యాయ బృందం ,ప్రతాప రెడ్డి, ఓదెలు కుమార్, సత్తయ్య,పవన్ కుమార్, రఘుపతి రెడ్డి ఆరిఫ్ హుస్సేన్, సవిత, మాధవి, రమాదేవి,రామలింగాచారి, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ మంత్రి పొంగులేటిని సన్మానించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /పాల్వంచ/ డిసెంబర్.18/ అక్షరం న్యూస్:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సోమవారం ఖమ్మంలోని పొంగులేటి కార్యాలయంలో పాల్వంచకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో పాల్వంచ నుండి ఖమ్మం వరకు కొత్తగూడెం నియోజకవర్గం లోని సుమారు 100 వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొంగులేటి ని శాలువా, బొకే లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, తోట దేవీప్రసన్న, బాదార్ల జోషి, కందుకూరి రాము, పిట్టల రాము, పులి సత్యనారాయణ, వజ్జల రాము, ధారా చిరంజీవి, కోండం పుల్లయ్య, సర్పంచ్ అనిత, నాగిరెడ్డి, గంధం నర్సింహారావు, వెంకట రెడ్డి, బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**- ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.18/అక్షరం న్యూస్:** ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల దరఖాస్తులను అదనపు కలెక్టర్ డా.పి. రాంబాబు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని చెప్పారు. దరఖాస్తులను ఎండార్స్మెంట్ చేసి ఆయా శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం సిఫార్సు చేసినట్టు చెప్పారు.

## హెల్త్ క్యాంప్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం :అక్షరం న్యూస్ :**హనుమకొండ బస్ స్టాండ్ సమీపంలోని పద్మాక్షి ఆలయం వద్ద బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ, ఐ.యం. ఏ.వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించాడు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, సయ్యద్ రజాలి, మహమ్మద్ సమద్. పల్లకొండ సతీష్, జి. సంగీత్, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**- హాజరుకాని 12 గ్రామాల సర్పంచులు**
**- ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు**





**కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 18 ( అక్షరం న్యూస్):** ప్రతి మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి,17 గ్రామాల సర్పంచ్ లకు, ఐదు గ్రామాల సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. 12 గ్రామాలకు సంబంధించిన సర్పంచులు హాజరు కాలేదు. అదేవిధంగా 12 మంది ఎంపిటిసిలగాను 9 మంది మాత్రమే హాజరయ్యారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్తవినీత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాలలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశం ఉన్న, పీచుపల్లి, సీతారాంపూర్, ఇందుర్తి, సుందరగిరి, కొండాపూర్, ఉల్లంపల్లి, బొమ్మనపల్లి, రేకొండ, గునుకుల పల్లె, రామంచ, గాగిరెడ్డిపల్లె గ్రామాల సర్పంచులు హాజరు కాలేదు. మరియు 12 మంది ఎంపీటీసీలగాను, ఉల్లంపల్లి, రేకొండ-1, రేకొండ-2, ఏడు మంది ఎంపీటీసీలు హాజరు కాలేదు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదిక లో చదివి వినిపించారు. సభ్యులు ఎవరు పెద్దగా గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకురాలేకపోయారు. గ్రామాలలో ట్రాన్స్ కో అధికారులు అందుబాటులో ఉండడం లేదని, కరెంట్ సమస్యలు వారికి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని, ట్రాన్స్కో అధికారులను, ఎంపిటిసిలు నిలదీశారు. ఇందుర్తి గ్రామంలోని కెనాల్ కాల్వ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లు లీకేజ్ వల్ల గత కొన్ని రోజులుగా వృధాగా నీరు పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, ఇందుర్తి ఎంపిటిసి బి1 అందే స్వప్న మిషన్ భగీరథ అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో నరసయ్య, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, చిగురు మామిడి సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మూది మాణిక్యం సర్పంచ్ జక్కుల రవి, నవాబుపేట్ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, లంబాడి పల్లి సర్పంచ్ వకుల, బొమ్మనపల్లి ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, సుందరగిరి ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, ఇందుర్తి 1 అందే స్వప్న, ఇందుర్తి 2, కోమటిరెడ్డి చంద్రకళ, నవాబుపేట్ ఎంపిటిసి మంకు స్వప్న, ముల్కనూర్ ఎంపిటిసి పెసరు జమున, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ జీవశాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్:** తెలంగాణ జీవశాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నికలు పెద్దపల్లి మండల విధ్యావనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించారు మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ జీవశాస్త్రం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొంతుల కుమార్ ఎన్నికల అధికారిగా కమిటీ ఎన్నిక జరిగింది జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగింది తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా గూళ్ళ అంజన్ కుమార్ జెడ్పిహెచ్ఎస్ ఎన్టీపీసీ ప్రధాన కార్యదర్శిగా మూల నరేష్ అసోసియేట్ అధ్యక్షులుగా సముద్రాల కృష్ణమోహన్ మూర్తి వైస్ ప్రెసిడెంట్ డి.శంకరయ్య ట్రెజరర్ జి.దేవేందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జొన్నల రవీందర్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పరిమళాదేవి మీడియా సెక్రెటరీగా మహిపాల్ రెడ్డి మహేశ్వర్ ఎన్నికయ్యారు కార్యదర్శులుగా భూమ్ రావు స్వామి మల్లేష్ గోపాల్ సుమన్ కిషన్ మహిళా కార్యదర్శులుగా సాధన ధనలక్ష్మి పద్మావతి గీతా దేవి ఎన్నికయ్యారు.

## జాతీయ స్థాయి కాంపిటీషన్‌లో ఐ.పీ.ఎస్. విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)డిసెంబర్18, అక్షరం న్యూస్:** ఈ'డాక్ పాఠ్య ప్రణాళిక సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు అకాడమిక్ స్పీచ్, మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్,ఆర్ట్స్ విభాగ పోటీలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పలు పతకాలు గెలుపొందారని పాఠశాల డైరెక్టర్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ'డాక్ పాఠ్య ప్రణాళిక సంస్థ, హైదరాబాద్ లోని ఎల్.బి. నగర్ లో నిర్వహించిన నేషనల్ లెవెల్ కాంపిటీషన్ స్పీచెస్ విభాగంలో 4వ తరగతికి చెందిన ఐరా మనహ, 5వ తరగతికి చెందిన జక్కం శ్రీహాస్, ఆర్ట్స్ విభాగంలో 6వ తరగతికి చెందిన కల్వల సాత్విక, మాటేటి సంప్రీత్ మొదటి స్థానంలో నిలిచారని, ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఐ.పీ.ఎస్. పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారని వివరించారు.పాఠశాలలో క్రీడా పోటీలే కాకుండా చదువులో, ఆర్ట్స్, అండ్ సైన్స్, విభాగాల్లో కూడా మంచి ప్రతిభ కనబరుస్తూ ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్‌ను ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ఐ.టి.శాఖ మంత్రి



**సుల్తానాబాద్,)పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 18, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లో నూతనంగా నిర్మించిన శ్రీ రామా సినిమాస్ థియేటర్ ను సోమవారం రోజు రాష్ట్ర ఐ.టి. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసన సభ్యులు, చింతకుంట విజయరమణ రావు తో కలసి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే కానీ స్పందించరా..!

**- మొద్దు నిద్రలో అధికారులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం**

**కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్):** ప్రమాదం జరిగితే కానీ స్పందించినట్టు ఉంది, ట్రాన్స్ కో అధికారుల పనితీరు. వివరాల్లోకి వెళితే చిగురు మామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన ఎంద్రా సుగుణవ్వ అనే మహిళ రైతు ఎల్లమ్మ వాగు పక్కన తన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంట వేస్తుంది. తను వ్యవసాయం చేసే పొలం పై నుండి మనిషికి తాకేట్టుగా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉన్నాయి. గత సంవత్సరం నుండి ఈ సమస్య ఉంది. తన పంట పొలానికి నీరు పెట్టి దుక్కి దునినప్పుడు, నాట్లు వేసుకునే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొలం పనులు చేసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు మాత్రం ఆ సమస్యను పరిష్కరించడం లేదు. ప్రమాదాలు జరగకముందుకే అధికారులు స్పందించి వేలాడే విద్యుత్ తీగల సవరించాలని, మండల అధికారులను వేడుకుంటుంది.



# ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులు నడపాలి

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని బస్సు సర్వీసుల్లో 60 శాతం మహిళల ఆక్యుపెన్సీ**
**- ఆర్టిసి బస్సులలో గణనీయంగా పెరిగిన ప్రయాణికుల సంఖ్య**
**- క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుచరిత**
**- ఆర్టీసీ బస్సు సర్వీసులపై సమీక్షించిన మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ -18 అక్షరం న్యూస్:** ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా బస్సు సర్వీసులు నడపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుచరిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ప్రతిరోజు 2 లక్షల 40 వేల మంది



ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తే నేడు ఆ సంఖ్య 3 లక్షల 70 వేలకు పెరిగిందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం 60 శాతం వరకు మహిళా ప్రయాణికుల ఆక్యుపెన్సీ ఉందని ఆర్టిసి రీజనల్ మేనేజర్ తెలిపారు. అనంతరం ఆర్టీసీ బస్సు సర్వీసులపై మంత్రి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా లిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి మంథనిలోని గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సర్వీసు లేని గ్రామాలకు నూతన సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా బస్సు సర్వీసులు నడపాలని మంత్రి ఆదేశించారు. వరుస సెలవులు వస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులు పెంచాలని, అవసరమైన రూట్లలో అదనపు ట్రిప్పులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును జిల్లా, డివిజన్, మండల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం.లు ఎస్. భూపతి రెడ్డి, సత్యనారాయణ, మంథని డి.ఎం. రాజశేఖరం, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నిలబడ్డ పొదెం వీరయ్యకు న్యాయం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం/ డిసెంబర్.18/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నిలబడ్డ పొదెం వీరయ్య కు న్యాయం చేయలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై గెలిచిన ఎమ్మెల్యేలందరూ వారి స్వలాభాల కోసం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన పార్టీని గెలిపించుకున్న ప్రజలను నమ్మకద్రోహం చేస్తూ అధికార పార్టీ అయినా టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి పార్టీని నష్టపరిచారని, భద్రాచలం నియోజకవర్గం నుంచి గెలిచిన పొదెం వీరయ్య ను టిఆర్ఎస్ పార్టీలోకి రావాలని అనేక ఆఫర్లు ఇచ్చిన కొన్ని కోట్ల రూపాయల ఆశ చూపించినా లోంగట్లేదనే అధికార బలంతో అనేక ఇబ్బందులకు గురిచేసినా, నమ్మి సీటు ఇచ్చిన పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రజలను మోసం చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, ఆరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీటు తో గెలిచిన ఎమ్మెల్యేలందరూ అమ్ముడుపోయిన తర్వాత జిల్లాలో ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని తిరిగే పరిస్థితి లేదని, వచ్చిన వాళ్లకు ఇబ్బందులు పెట్టేటటువంటి పరిస్థితి ఉండేదని, అలాంటి పరిస్థితుల్లో కూడా పొదెం వీరయ్య జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నేనున్నా అని అందరికీ అండగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గాల్లో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు అంటే అది పొదెం వీరయ్య కష్టమే అలాంటి వ్యక్తికి అన్యాయం జరగకుండా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్గాన్ని కోరుతున్నామన్నా

# యువత మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు






**హనుమకొండ జిల్లా/ మడికొండ/ అక్షరం న్యూస్:**యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి. నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణా అమెరికన్ తెలుగు అసోషియేషన్ ఆధ్వర్యంలో ననిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ద్రంట్ ఆఫీస్, ఐటీ %--%సెజ్ మడికొండ లో తెలంగాణా అమెరికన్ తెలుగు అసోషియేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగారాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) జాబ్ మేళ నిర్వహించడం చాల సంతోషం. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 35 కంపెనీలు సుమారు 1500నుంచి 2000 వరకూ ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ లో ఉన్న క్వాడ్రంట్ టెక్నాలజీస్ సంస్థలో జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్ పాక్ట్, క్వాడ్రంట్ టెక్నాలజీస్, థ్రిమిర్ సాఫ్ట్ వేర్, కారా, వన్ స్టాప్, టాటా స్త్రైవ్, అపోలో మెడ్ స్కిల్స్, వరుణ్ మోటార్స్, వి3 టెక్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు ఉద్యోగ అవకాశాలు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా స్థానికంగా ఇక్కడే విద్యావకాశాలు కల్పించడం జరిగింది. యువతలో నైపుణ్యాలను వెతికి తీసేందుకు , యువతకు ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి ఆకాశాలు ఈ జాబ్ మేళాలు ఉపయోగపడ్డాయని అన్నాడు. అనంతరము వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ.మడికొండ ఐటీ పార్క్ లో 36 కంపెనీల నుంచి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కలిపేందుకు ఎందుకు వచ్చినా కంపెనీలో ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ



నిరుద్యోగులకు ఇది ఒక గొప్ప అవకాశం దిన్ని అందరూ సద్వినియోపరుచుకోండి అలాగే ఈ జాబ్ మేళాలలో అవకాశం దొరకని వారు నిరుత్సాహపడకండి ప్రతి ఒక్కరికి జాబ్ కల్పించే బాధ్యత మేము తీసుకుంటానని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాడ్రంట్ టెక్నాలజీ సొల్యూషన్ సీఈఓ వంశీ రెడ్డి,36 కంపెనీల ప్రతినిధులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సభ్యులతో పాటు నిరుద్యోగ విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా..





**- నియోజకవర్గ విస్తృతస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో : మాజీ ఎమ్మెల్యే. చల్లా ధర్మారెడ్డి**
**- కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు.**
**- నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది.**
**- అన్నివేళలా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, అండగా ఉంటా.**
**- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**

**హనుమకొండ జిల్లా/ పరకాల నియోజకవర్గం / అక్షరం న్యూస్:**పరకాల నియోజకవర్గంలో పరకాల, పరకాల మున్సిపాలిటీ, నడికూడ,ఆత్మకూరు,దామెర,గీసుగొండ, జి డబ్ల్యు ఎం సి, సంగెం మండలాల బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలతో దామెర మండల కేంద్రంలోని ఏ.ఎన్.ఆర్.గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించింది.పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాను.ప్రజా తీర్పును గౌరవిస్తున్నాను.రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దాం.పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూద్దాం.బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు పాదాభివందనం.పరకాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు,అధైర్యపడొద్దు ..పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను,పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో అండగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి అన్నారు.బీఆర్ఎస్‌కు ఒడిదొడుకులు కొత్తకాదని, రానున్న రోజుల్లో పార్లమెంట్,స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గుర్తుచేశాడు. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోదామని పిలుపునిచ్చారు.
బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, పోరాటాలు కొత్త కాదని అన్నాడు.ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రజల సమస్యలపై ప్రత్యేక చొరవ : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్‌లోని 22 వ వార్డులోని ఆదర్శ్ నగర్ కాలనీలో మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తనకు తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ నవీన్, వాటర్ మన్ పెంటయ్య, ఎలక్ట్రీషియన్ శివలు పాల్గొన్నారు.

# బీజెఎంసీ ఒకటో వార్డ్‌లో క్రీడా సామాగ్రిని ఏర్పాటు

**పార్కులో చిన్నారుల కోసం ఆట వస్తువులు ఏర్పాటు చేయించిన కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్నారుల సౌకర్యార్థం క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయించేందుకు చొరవ చూపుతానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటో వార్డు రంగారెడ్డి నగర్ కాలనీ పార్కులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను ప్రారంభించారు. ఈ యొక్క పరికరాలను స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ సొంత నిధులతో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్‌ను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలు చదువుతోపాటు ఆట పోటీలలో కూడా రాణించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ బొర్ర రాందాసు, కార్పొరేటర్లు సాగర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఖాజా పాషా, నాగరాజు, చంద్రశేఖర్, భూపాల్‌గౌడ్, అస్లాంబిన్ అబ్దుల్లా,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఆటో కార్మికులు ఆటోలతో భారీ ర్యాలీ

- ఎన్టీఆర్ చౌరస్తా నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ఆటో లతో ర్యాలీ
- అనంతరం వినతిపత్రం అందచేత
- మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వలన ఆటో కార్మికుల జీవనోపాదికి దెబ్బ




చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో సోమవారం రోజున ఆటో కార్మికులు ఆటో లతో భారీ ర్యాలీ తీశారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ఆటోలతో ర్యాలీ చేపట్టారు. దారి వెంబడి మహిళలకు ఉచిత బస్ బస్ సౌకర్యం వల్ల తమ జీవనోపాది పోతుందని నినాదం లు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం వినతి పత్రం అందచేశారు. చొప్పదండి మండల ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు చొక్కల లక్ష్మణ్, ప్రెసిడెంట్ చీకట్ల శంకర్ వైస్ ప్రెసిడెంట్ చొక్కల రమేష్ క్యాషియర్ సతీష్, ప్రధాన కార్యదర్శి సాగర్, ఆటో యూనియన్ ముఖ్య సలహాదారులు రాజ్ కుమార్ గౌడ్,పాలూరి ప్రసాద్,యామ తిరుపతి, మల్యాల సత్తయ్య,లంక రవి,పోగుల రమేష్,రేగుల రమేష్, ఆటో యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలపై శ్రద్ధ చూపాలి.. ఐటిడిఏ పిఓ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : చలికాలం ఎక్కువ అవుతున్నందున ఆశ్రమ పాఠశాల, గురుకులాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు సంబంధిత ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ సదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పొడు భూముల పట్టాల కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్తి శిక్షణలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహా ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఎస్ఓ సురేష్ బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్ ,మేనేజర్ ఆదినారాయణ, ఏవో గురుకులం నరేందర్, డిఈ హరీష్, సిబ్బంది నాగభూషణం, సుగుణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు అత్యాధునికమైన వైద్య సేవలు అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు నివసిస్తున్న గిరిజనులకు మరియు కొండరెడ్ల గ్రామాలలోని గిరిజనులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ వైద్యాధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు సాయంత్రం తన ఛాంబర్ లో వైద్యాధికారులతో ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీలకు వైద్య సేవలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ హెల్త్ వాహనాల పనితీరు గురించి ఆయన అడిగి తెలుసుకుని ఆదివాసి గ్రామాలలో ఆదివాసీలకు కొండ రెడ్లకు వాళ్ల ఇంటింటికి వెళ్లి వైద్యం అందించాలని అలానే మందుల కొరత లేకుండా చూసుకోవాలని మొబైల్ డాక్టర్స్ విధుల పట్ల అలసత్వం వహించకుండా చాలా నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. అలాగే గిరిజనులకు మందుల కొరత లేకుండా కొనుగోలు చేయడానికి ఐదు లక్షల మంజూరు చేస్తున్నానని గిరిజనులకే ఉపయోగపడేలా మందుల నిల్వలు ఉంచుకోవాలని ప్రస్తుతం ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు ముఖ్యంగా ఆదివాసి గిరిజన మహిళలకు సుఖంగా కాన్పు కావడానికి గైనిక్ డాక్టర్ కి ఇన్సెటివ్గా 50,000 అధికంగా ఇచ్చి సేవలు ఉపయోగించుకోవాలని గిరిజనులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఉద్యానవనాధికారి అశోక్ కుమార్ జిల్లా వైద్యాధికారిని శిరీష డి సి హెచ్ ఎస్ రవిబాబు ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ ప్రోగ్రాం మేనేజర్ రాములు మొబైల్ డాక్టర్లు పాల్గొన్నారు.



# జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చిన %ూ%. గౌతమి ని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫాసహత్ అలీ బేగ్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, మేనేజర్ రాజు రెడ్డి గారు డి ఈ ప్రసాద్ ఉన్నారు.

# భద్రాచలం గిరిజనేతరులలో మళ్ళీ ఎల్టీఆర్ భయం పట్టుకుంది..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : పట్టణంలో ఏజెన్సీచట్టాలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవననిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. గిరిజనేతరుల మధ్య భూమి కొనుగోలు, అమ్మకాలు జరపకూడదని

గిరిజన చట్టాలు చెప్తున్నా, ఇక్కడ మాత్రం జోరుగాఆస్తులు చేతులు మారుతున్నాయి. కొందరుగిరిజనేతరులు తమ బ్లాక్ మనీని భద్రాచలంలో పెట్టుబడి పెడుతున్నారు. ఇక్కడ కొనుగోలు చేసిన ఆస్తులకు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో.. పెట్టిన పెట్టుబడి వారి ఆస్తుల లెక్కలోకి రాకపోవడంతో అధిక ధర పెట్టి భవనాలు, భూములు కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు నిబంధనలు అతిక్రమించి 5, 6 అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారు. 15 సంవత్సరాల క్రితం కాటంనేని భాస్కర్, నీతూప్రసాద్ సబ్ కలెక్టర్ లుగా, దివ్య ఐటీడీఏ పీఓగా పనిచేసిన సమయంలో సుమారు 40 మంది భవన యజమానులకు ఎల్టీఆర్ నోటీసులు అధికారులు జారీ చేశారు. వీరిలో చాలా మంది హై కోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. అప్పటినుండి అధికారులు స్టే వెకెట్ చేయించక పోవడంతో ఆ సమస్య సద్దుమణిగింది. కాగా ప్రస్తుతం ఐటీడీఏ పీఓ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు నలుగురు భవన యజమానులకు ఎల్టీఆర్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో భద్రాచలం పట్టణంలోని గిరిజనేతరులలో మళ్ళీ ఎల్టీఆర్ భయం పట్టుకుంది. నాలుగు భవనాలను ఖాళీ చేపించి స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం.

# శ్రీ ద్వారక సాయి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : స్థానిక జూనియర్ కాలేజి రోడ్ నందు గల శ్రీ ద్వారక సాయి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉదయం 5 గంటలకు స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసినారు.అనంతరం మహిళ భక్తులతో నాగ దేవత కు ఆలయ పూజారి భైరవభట్ల.వెంకట రత్నం కుంకుమ పూజ నిర్వహించి భక్తులకు అమ్మవారి పసుపు కుంకుమ , గాజులు ,జాకెట్ ముక్క ను అందించారు.సాయంత్రం శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం ను కనుల పండువగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత కీ. శే మాగంటి సూర్య%శీ% కుమారులు ప్రసాద్ బాబు ,రమేష్ బాబు సహకార%శీ% అందించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ..టి పి టి ఎఫ్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అందుకు గల కారణాలపై సమీక్ష సమావేశం నిర్వహించి, గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ భట్టా ప్రసాదరావు ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక టి పి టి ఎఫ్ కార్యాలయంలో భద్రాచలం డివిజన్ లోని ఎనిమిది మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల మరియు జోనల్ బాధ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... అన్ని శాఖలు సమీక్షించినట్లుగానే గిరిజన సంక్షేమ విద్యాశాఖ ను కూడా సమీక్షించి అభివృద్ధి కరమైన మార్పులను చేపట్టాలని నూతన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను ప్రకటించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు కొత్త పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ పాఠశాలల సక్రమ నిర్వహణకు ఆరోగ్యకరమైన విధివిధానాలు రూపొందించాలని కోరారు. విద్యా శాఖలో నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని, బదిలీ చేయబడిన ఉపాధ్యాయులను నూతన స్థానంలో చేరుటకు విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సమస్యలు తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోకపోవడం విచారకరమని అన్నారు. ప్రతి నెల 1వ తారీఖున జీతాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి.రాజు, బి.ప్రసాదరావు, ఎం.రామాచారి, టి.సత్తిబాబు, పి.గంగరాజు, ఎస్.కృష్ణ బాబు, బి.రవి, బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కే ఆర్. నాగరాజు క్యాంప్ కార్యాలయంలో మరియాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు పోలీస్ ఉన్నత అధికారులు



హనంకొండ జిల్లా/ వరంగల్ క్రైమ్ / క్యాంప్ ఆఫీస్/ అక్షరం న్యూస్:ఈరోజు హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయం నందు ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్. నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ అధికారులు, ఏసీపీలు, సత్యనారాయణ, సతీష్ బాబు లతోపాటు సిఐలు, ఎస్ఐలు,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# గురుకుల పాఠశాల లో అయిదవ తరగతి లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- అయిదవ తరగతి లో ప్రవేశమునకి దరఖాస్తు ల ఆహ్వానం
- దరఖాస్తు కి చివరి తేదీ 2024 జనవరి 6
- 2024 ఫిబ్రవరి 11 న ప్రవేశ పరీక్ష

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్18 (అక్షరం న్యూస్ తెలంగాణ ప్రభుత్వ సాంఘికసంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశాన్ని గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చొప్పదండిసాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు గురుకులంలో ఐదవ తరగతిలో ప్రవేశాన్ని గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు.2023- 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకులంలో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. 2024 జనవరి 6 తారీకు వరకు దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీ అని తెలిపారు.సంబంధిత దరఖాస్తులను 100 రూపాయల ఫీజు చెల్లించి ఆన్లైన్లో సమర్పించాలని కోరారు.ఈ విద్యార్థులకు 2024 ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్షలు సంబంధిత ప్రవేశ పరీక్షకేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న నాలుగో తరగతి బోనఫైడ్ లేదా స్టడీ సర్టిఫికెట్ ని ఆన్లైన్లో సమర్పించాల్సి ఉంటుందని అన్నారు ఒక సెల్ నెంబర్తో ఒకే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తప్పుడు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# చొప్పదండి లో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్‌కి విశేష స్పందన



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో%అఱ% శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వేదికగా హెచ్ ఆర్ కో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 286 మంది నిరుద్యోగ యువతపాల్గొని 68 మంది విద్యార్థులు ఉద్యోగం సాధించినట్లు రీజినల్ మేనేజర్ తాళ్లపల్లి అశోక్ పేర్కొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకి పట్టణ కంపెనీలను దగ్గరగా చేసి వారికి ఉద్యోగం కల్పించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు ఈ డ్రైవ్ లో మెడిప్లస్, టాటా మోటార్స్ వర్మ స్టీల్ యాక్సిస్ బ్యాంక్ , పేటీఎం ,భారత్ పే క్వీన్ సెంట్ పాల్గొన్నట్టు, కళాశాల ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెచ్ఆర్ లు,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు భగవద్గీత పట్ల అవగాహన



జ్యోతి నగర్ డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
విద్యార్థులకు భగవద్గీత పట్ల అవగాహన కలిగించే కార్యక్రమాన్ని స్థానిక విశ్వభారతి హైస్కూల్లో నిర్వహించారు. సోమవారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి శ్రీ శ్రీ దేవనాథ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషి జీవితంలో భగవద్గీత ఎంతో మేలు చేస్తుంది అన్నారు భగవద్గీత జీవిత మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం పర్మనెంట్ టౌన్షిప్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రమణాచారి తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల ఆందోళన...

**- రైతుల ఆవేదన అధికారులకు పట్టదా....?**





మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:-ఆరుగాలం కష్టపడి ఎన్నో వ్యయ ప్రాయసాలకోర్చి ఎండనక వాననక పంటను పండించి వ్యవసాయ మార్కెట్ కు ధాన్యాన్ని తరలిస్తే తమ పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలేదని సోమవారం నాడు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాగు వ్యయం ఏటేటా పెరుగుతుందని పంటల సాగు గిట్టుబాటు కాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎరువులు,పురుగు మందుల ధరలు, కార్మికుల కూలీలు,వరి కోత మిషన్ల కిరాయిలు విపరీతంగా పెరిగాయన్నారు.మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలను చవిచూస్తున్నామన్నారు.వీటన్నింటినీ తట్టుకుని పంటను పండించి ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే అధికారులు,మార్కెట్ వ్యాపారులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత మూడు రోజుల క్రితం వరి ధాన్యానికి అత్యధిక మద్దతు ధర ఉండేదని కానీ నేడు క్వింటాల్కు 200 నుంచి 300 రూపాయలు తగ్గించడం దారుణమన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతుల పొట్ట కొట్టడం వ్యాపారులకు పరిపాటిగా మారిందన్నారు.మరో పక్క వ్యాపారులు కొన్న ధాన్యానికి నగదు రూపంలో కొనుగోలు చేస్తే కటింగ్ పేరుతో దోపిడీలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులపై అలాగే మార్కెట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు వేడుకున్నారు...

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం రైతుల సమస్యపై వెంటనే స్పందించారు.రైతులు కోరుకున్నట్లే తమ పంటకు గిట్టుబాటు ధరను కల్పించి యధావిధిగా మార్కెట్లో వడ్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ రైతులకు హామీ ఇచ్చారు.చైర్మన్ హామీతో రైతులు తమ నిరసనను విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ లతోపాటు డైరెక్టర్లు జాటోత్ హరినాయక్,ఓలం మురళి తదితరులు పాల్గొన్నారు...

# బాలికలు ఆరోగ్యవంతంగా ఎదగడం కోసం శ్రద్ధ వహించాలి

**సిజిఎం కేదార రంజన్ పాండు**






జ్యోతినగర్ డిసెంబర్18 పెద్దపల్లిజిల్లా అక్షరం న్యూస్
బాలికలు చదువులతో పాటు ఆరోగ్యవంతంగా ఉండటం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం ఎన్టిపిసి సీజీఎం కేదారి రంజాన్ పాండు అన్నారు. సోమవారం ఎన్ టి పి సి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఉచిత దంత వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ బాలికలు చదువుల్లో రాణిస్తూ, ఆరోగ్యంగా ఎదుగుతే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటూ కుటుంబం కూడా ఆరోగ్యవంతంగా ఉండగలుగుతుందని అన్నారు, ఎన్ టి పి సి బాలికల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఇందులో భాగంగానే ప్రతి ఏటా ఎన్టిపిసి ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత గ్రామాలకు చెందిన బాలికలకు బాలిక సాధికారిక కార్యక్రమం చేపట్టి ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తో పాటు అనేక కార్యక్రమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ప్రస్తుతం సిఎస్ఆర్ ఆధ్వర్యంలో రోహిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రోహిత్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు రెండుసార్లు బ్రష్ వేసుకోవడం దినచర్య గా పాటించాలని అన్నారు పడుకునే ముందు బస్సు వేసుకుంటే రాత్రివేళ క్రిములు పెరిగి అనేక అనారోగ్యాలకు దారి తీస్తుంది అన్నారు కార్యక్రమంలో హెచ్ఆర్ ఏజీఎం బీజయ్ కుమార్ సిక్ ధర్, ప్రశాంత్ శామ్యూల్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఇతారీ రామ్ లహరి, వేముగంటి యుగంధర్, తో పాటు ఎన్టిపిసి డాక్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రజలందరూ బజారుకు బట్టసంచులతోనే వెళ్ళాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాలబ్యూరో,డిసెంబరు18, (అక్షరం న్యూస్): కాలుష్య నివారణ కోసం పర్యావరణం,జీవకోటి మనుగడకు జిల్లాలోని ప్రజలందరూ కూడా ఆ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు పర్యావరణ మిత్ర బట్ట సంచులనే వాడాలని సోమవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..బజారుకు వెళ్లే ప్రతిసారి ఆ బట్ట సంచులను తీసుకెల్లి మంచిర్యాల జిల్లాను సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికారులు,ప్రజలు,విద్యా సంస్థలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఆ నేపథ్యంలోనే కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆ రోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత పర్యావరణ,అటవీ,వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన తెలంగాణ రాష్ట్ర నేషనల్ కోర్ "లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్"అనే సందేశంతో రూపొందించిన బట్ట సంచులను జిల్లా అదనపు పాలనాధికారి బి.రాహుల్ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య,పర్యావరణ విద్య జిల్లా కో-ఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్,డి.ఆర్.డీ.ఓ శేషాద్రి,డి.ఎస్.ఓ మధుబాబులతో కలిసి ఎట్టకేలకు ఆవిష్కరించారు.దాంతో త్వరలో జిల్లాలో ఎంపిక చేసిన అన్ని యాజమాన్యాల గ్రీన్ కోర్ పర్యావరణ క్లబ్బులు గల ఉన్నత పాఠశాలలకు బట్ట సంచులు అందజేస్తామని డి.ఈ.ఓ.యాదయ్య,కో-ఆర్డినేటర్ యోగేశ్వర్ తెలిపారు.ఆ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం ఎన్నిక!!

- **అధ్యక్షులుగా మేరుగు హనుమంత్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా జనగామ శ్రీనివాస్ గౌడ్**
- **యువజన విభాగం అధ్యక్షులుగా కట్కూరి నరేష్ గౌడ్ ఏకగ్రీవం.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 18/ అక్షరం న్యూస్:

రామగుండం నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం సమావేశం ఎన్నిక సోమవారం ఒక ప్రైవేట్ హోటల్లో జరిగింది.గౌడ సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు గా కోల లక్ష్మణ్ గౌడ్,సింగం సత్తయ్య గౌడ్, అధ్యక్షులుగా మేరుగు హనుమంత్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా (వర్కింగ్ ప్రెసిడెంట్ ) జనగామ శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పూదరి సత్తయ్య గౌడ్,బుగ్గ రాములు గౌడ్,బాలసాని అంజన్న గౌడ్,పొన్నం అంజన్న గౌడ్,ముక్కెర శ్రీనివాస్ గౌడ్, గంగాధర రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శులుగా పైడిపల్లి రామ్మూర్తి గౌడ్,సింగం కిరణ్ గౌడ్, కోశాధికారిగా బండారపు యాదగిరి గౌడ్,అధికార ప్రతినిధులుగా (స్పోక్స్ పర్సన్స్) గడ్డం సంతోష్ రాజ్ గౌడ్,మూల శంకర్ గౌడ్,గడ్డం మధు గౌడ్,సంయుక్త కార్యదర్శులు గా పరకాల మురళి గౌడ్, పొన్నం సత్తయ్య గౌడ్, కోల రామ్మూర్తి గౌడ్,మేడగోని రవి గౌడ్,బాలసాని తిరుపతి గౌడ్, ప్రచార కార్యదర్శులుగా వేముల చంద్రన్న గౌడ్, మడ్డి వెంకన్న గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్, గోపగోని మల్లయ్య గౌడ్,పొన్నం సత్యనారాయణ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పరకాల దేవేందర్ గౌడ్,బండారి రవి గౌడ్, వేరుకొండ తిరుపతి గౌడ్, గుర్రం సత్యనారాయణ గౌడ్,భీముని సత్యనారాయణ గౌడ్, కోరుకొప్పుల రాయమల్లు గౌడ్,వేముల రాంగోపాల్ గౌడ్, గట్టు వీరస్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు.ఎన్నికల అధికారిగా నిర్వహించిన కోల లక్ష్మణ్ గౌడ్. అలాగే రామగుండం నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగానికి సంబంధించి అధ్యక్షులుగా కటుకూరి నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొంగోని రామ్ కుమార్ గౌడ్, గుర్రం గోపి గౌడ్ కదిరే సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా బొడిగె భరత్ గౌడ్, గోపగోని నవీన్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా చెన్నూరి రమేష్ గౌడ్, గొడిశాల కమలాకర్ గౌడ్, ప్రచార కార్యదర్శులుగా వేరుకొండ ప్రవీణ్ గౌడ్, అడ్డగుంట రమేష్ గౌడ్, ఈరన్నపేట జనార్ధన్ గౌడ్ ఎన్నిక అయినట్లు తెలిపారు అధ్యక్షులు మేరుగు హనుమంత్ గౌడ్,జనగామ శ్రీనివాస్ గౌడ్, రామగుండం నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం కమిటీ ఐదు ( 5 ) సంవత్సరాలు అధికారంలో కొనసాగుతుంది అని తెలిపారు. కమిటీ ఎన్నిక అనంతరం నాలుగు ప్రధాన అంశాలను తీర్మానంలో పొందుపరిచి ఆమోదింప చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన, గౌడ సంఘానికి కమ్యూనిటీ భవన నిర్మాణం, సంఘంలోని నిరుపేద కుటుంబాలకు చేయూత అందిస్తూ సహాయ సేవా కార్యక్రమాలు, నియోజకవర్గ పరిధిలోని 29 కళ్ళు మండువల దగ్గర ఎల్లమ్మ దేవాలయం వద్ద షెడ్డుల నిర్మాణం అనే అంశాలు ఆమోదింపబడినట్లు వివరాలను వెల్లడించారు.ప్రతి ఒక్కరూ గౌడ సంక్షేమం కోసం గౌడ సంఘం అభివృద్ధి కోసం సమాజంలో గౌడ కులస్తుల బలోపేతం కోసం కృషి చేయాలి అని సూచనలు చేశారు.

# రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి సహకారం అందించండి



**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్**





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:

రామగుండం నగరాన్ని సంపూర్ణ%శీ%గా అభివృద్ధి చేసి అందమైన నగరంగా తీర్చిదిద్దడానికి పూర్తి సహకారం అందించాలని రామగుండం ఎం ఎల్ ఏ ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అభివృద్ధి పనులపై మేయర్ బంగి అనిల్ కుమార్ తో కలిసి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ ఈ నగరాన్ని వాణిజ్య కేంద్రంగా,పర్యాటక కేంద్రంగా, ఎడ్యుకేషన్,మెడికల్ హబ్ గా రూపొందించడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నగర%శీ%లో అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడానికి స్పష్టమైన కారణాలు వివరించాలని కోరారు. రామగుండం నగరంలో డి ఎం ఎఫ్ టి,14,15 వ ఆర్థిక సంఘం,పట్టణ ప్రగతి,ఎస్.సి,ఎస్ టి సబ్ ప్లాన్ తదితర పనుల పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వాణిజ్యకేంద్రం లక్ష్మీ నగర్ లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అక్కడ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సవరించి భూ గర్భ లైన్ వేయాలని సూచించారు.బిల్లులు తీసుకొని పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ కారణాలతో ప్రారంభం కాని పనులను పునః సమీక్షించాలని అన్నారు.రామగుండం నగరం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఒక సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కి నివేదించి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పనులు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి మేయర్ కు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచాలని అన్నారు.లక్ష్మీ నగర్ లోని షాపింగ్ కాంప్లెక్స్ వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో కమీషనర్ సి హెచ్ నాగేశ్వర్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్, కొలిపాక సుజాత,ముస్తాఫా,శంకర్ నాయక్,పాత పెల్లి ఎల్లయ్య,బాల రాజ్ కుమార్,మునిసిపల్ ఎస్ ఇ చిన్నా రావు,ఇ ఇ సుచరణ్,డి ఇ జమీల్,ఎగ్జామినర్ షేక్ ఖాజా,టి ఎస్ ఇ డబ్ల్యూ,ఐ డి సి శాఖ ఇ ఇ అనితా సింగ్ నాద్, డి ఇ ఇ విన్సెంట్ రావు,ఆర్ %డ%బి డి ఇ జాఫర్, ఇ ఇ జావీద్ తదితరులు పాల్గొన్నారు. కాగా రామగుండం ఎం ఎల్ ఏ గా ఎన్నికైన తరువాత రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి తొలిసారిగా విచ్చేసిన ఎం ఎల్ ఏ కు మేయర్ ,కమీషనర్,మునిసిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు.

# సుబ్రమణ్య స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య

ఖమ్మం/ వైరా డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)

వైరా మండల పుణ్యపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణానికి మహోత్సవ కార్యక్రమంలోపొంగులేటి వర్గీయులు వైరా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మ రోశయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు. వారి వెంట నాగబోయిన కృష్ణ వాగదాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# బయాలజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా అంజన్ కుమార్



జ్యోతి నగర్ డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గుల్ల అంజన్ కుమార్ పెద్దపెల్లి జిల్లా బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం సమావేశం సందర్భంగా ఎన్టిపిసి రామగుండం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కు చెందిన జీవశాస్త్రం ఉపాధ్యాయుడు గుల్ల అంజన్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో బయోలాజికల్ సైన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి మూల నరేష్ సముద్రాల కృష్ణమోహన్ ఉపాధ్యక్షులు దామోదర్ శంకర్ రవీందర్ పరిమళాదేవి మహిపాల్ రెడ్డి సలహాదారులు ఎంఈఓ సురేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల సుధాకర్



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబర్ 18: మహజన సోషలిస్టు పార్టీ జనగా మ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం దాసన్నగూడెం గ్రామానికి చెందిన జేరిపోతుల సుధాకర్ ఎన్నికయ్యా రు. జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జీ మడిపల్లి శ్యామ్ మాదిగ, కో ఇంచార్జీ బుంజూర్ విజయ్ ఆధ్వర్యంలో మహజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా జేరిపోతులసుధాకర్ మాదిగ జనగామజిల్లాప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండలంలోని ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ, పలు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. అలాగే జేరిపోతుల సుధాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకు లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి



హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 18, అక్షరం న్యూస్.పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచ రవీందర్ రెండవ కుమారుడు కంచ కృష్ణ (25) ఆదివారం రోజున రాత్రి సమయంలో ప్రమాదవ శాత్తు ద్విచక్ర వాహనం టీ ఎస్ 24 బి 1685 నాగారం రోడ్ లోని గుడిసెల వద్ద అదుపుతప్పి క్రిందపడిగా తలకు గాయమై శరీరాన్ని కూడా స్వల్ప గాయాలతో పడి ఉండగా సోమవారం ఉదయం అటుగా వెళుతున్నవారు గమనించి పరిశీలించగా అప్పుడే అటుగా వెళుతున్న కంచ రవీందర్ తన కుమారుడని గుర్తించి వెంటనే పరకాల ప్రభుత్వాసుపత్రి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. సంఘటన గురించి పరకాల పోలీసులకు కంచ రవీందర్ ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఘనంగా పెన్షనర్స్ డే...

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల కమిటీ ఎన్నిక**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 18 : మండలంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మం డల కేంద్రంలోని పెన్షనర్ దారులకు సంబంధించిన కార్యాలయంలో పెన్షనర్స్ డేను రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సుప్రీం కోర్ట్ లో పిటిషన్ దాఖలు చేసి 1982లో విజయం సాధించిన పెన్షన్ ప్రదాత డి.ఎస్. నకరా చిత్రపటానికి రిటైర్డ్ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నికల కార్యక్రమానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, టి.రామ చంద్రం ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మండల కమిటీకి ఎన్నికయిన నూతన కార్యవర్గం 2023 నుండి 2025 వరకు రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని అంబటి రాజయ్య తెలిపారు. సంఘం గౌరవ అధ్యకుడిగా పి.పరమాత్మ, అధ్యక్షుడిగా జి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్ యాదగిరి,టి యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా ఎం చంద్రారెడ్డి,సహాయ కార్యదర్శిగా జి వెంకటనారాయణ,కోశాధికారిగా డి యాదగిరి,కార్యవర్గ సభ్యులుగా ఎం నారాయణ,ఆంజనేయులు, చంద్రయ్య, మల్లయ్య, రాములు యాదగిరి,కృష్ణమూర్తి, ఎం యాదగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## దంతేవాడ బచేలి లో మావోయిస్టుల దుశ్చర్య

భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ డిసెంబర్ 18ిు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా బచేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐరన్ ఓర్ లోని పంప్ హౌస్ కు మావోయిస్టులు నిప్పు పెట్టి దుశ్చర్యకు పాల్పడిన్నారు. పంప్ హౌస్ లో ఉన్న మోటార్లకు ట్రాన్స్ఫార్మలను పూర్తిగా దగ్ధం చేశారు.సంఘటన స్థలం నందు డిసెంబర్ 22 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలంటూ మావోయిస్టులు పోస్టర్లు బ్యానర్లు లను వదిలి వెళ్ళిన్నారు.

## ఖమ్మం , మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్చార్జ్ గా పొంగులేటి..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)



ఖమ్మం: లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్ చార్జ్ గా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలు పొంగులేటికి అప్పగించారు.

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల ఇంఛార్జ్‌గా ఎన్ఎ స్టాలిన్...



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:–తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల ఏఐఎస్ఎఫ్ ఇంఛార్జ్ గా కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ నియమితులైయ్యారు.ఈ నెల 16,17 తేదీల్లో ముంబై లోని భూపేష్ గుప్తా భవన్ లో జరిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సమావేశాల్లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఎ స్టాలిన్ ను ఏఐఎస్ఎఫ్ తెలంగాణ,కర్ణాటక రెండు రాష్ట్రాల ఇంఛార్జ్ గా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఏ స్టాలిన్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి తెలంగాణ,కర్ణాటక రెండు రాష్ట్రాల ఇంఛార్జిగా నియమించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విధంగా తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల సమితిలను పటిష్టంగా తయారు చేయడంతో పాటు దేశంలో ఏఐఎస్ఎఫ్ ను బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఎన్ఎ స్టాలిన్ నియామకం పట్ల ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు....

## ప్రజల అభీష్టం మేరికే పనిచేస్తాం..

**తుమ్మల యుగంధర్**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)



ప్రజల అభీష్టం మేరకే పని చేస్తాం తుమ్మల యుగంధర్ అన్నారు.ఎన్నికల సమయం లో తుమ్మల గెలుపు కొరకు ప్రచారంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గం లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సమస్యలను తీరుస్తామని మాట ఇచ్చినట్టుగా.. నియోజకవర్గ ంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తుమ్మల గారి గెలుపు కొరకై కృషిచేసిన నాయకులను ఒక్కొక్కరిగా కలుస్తూ ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తున్నారు. ఎన్నికల సమయంలో వన్ టౌన్ 3 టౌన్ ప్రాంతాల ప్రజల ముఖ్య సమస్య అయినటువంటి. దూర ప్రాంతాల నుండి రాత్రివేళలా బైపాస్ రోడ్ లోని కొత్త బస్టాండ్ నుండి త్రీ టౌన్ ప్రాంత ప్రకాష్ నగర్,శ్రీనివాస్ నగర్, గ్రీన్ మార్కెట్ , వన్ టౌన్ ప్రాంత, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, దంసలాపురం ప్రాంతాలవారికి చార్జీల రూపన అదనపు భారం పడుతుందని ఆ ప్రాంత ప్రజలు ఎన్నికల సమయంలో పేర్కొనడంతో.ఆ సమస్య దృష్టిలో ఉంచుకొని డిఆర్ తుమ్మల యుగంధర్ రాత్రి వేళలో దూర ప్రాంతాల నుండి వచ్చే సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లగ్జరీ బస్సులను పాత బస్టాండ్ మీదుగా నడపాలని ఆర్టీసీ ఉన్నత అధికారులకు కోరడంతో వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ సమస్య పై చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల బ్రతుకుతెరువు కరువు

### పొద్దంతా అడ్డా మీదనే.. అయినా పూటగడవదు..

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్–18(అక్షరం న్యూస్)

ఈ ఆటో డ్రైవర్ కంటి నుంచి కారే నీటిబొట్టు వెనుక బతుకు బండి సాగేదెలా అన్న వ్యథ. రెక్కల కష్టమ్మీద బతికే బడుగు జీవిపై జరిమానా మరో వైపు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల లకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం తో పూట గడవక కన్నీరు కారుస్తూ ఏమిన్యాయం అంటూ దైన్యంతో కూడిన ఓ ప్రశ్న.?



కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలకు గిరాకీ లేకుండా పోయిందని, ఫలితంగా కుటుంబాలను పోషించుకోవడం కష్టమవుతుందని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆటోలు నడుపుకొంటూ ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు ఆటోలు ఎక్కడం లేదని అన్నారు. దీనివల్ల తమకు గిరాకీ లేక నష్టపోతున్నామని, కుటుంబ పోషణకు కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయంగా ఉపాధి మార్గం చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని,వేడుకుంటున్నారు.మహాలక్ష్మి పథకంతో తమ కుటుంబాలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైనాన్స్ ద్వారా అప్పు తీసుకొని ఆటోలు కొనుక్కున్నామని, ప్రతి నెలా కిస్తీలు ఎట్లా కట్టేదని బోరుమంటున్నారు

### అప్పు చేసి కొనుగోలు...

లక్షల రూపాయలు అప్పులు చేసి ఆటోలను కొనుగోలు చేసుకుని, జీవితం గడిపేందుకు సూర్యోదయం రాకముందే ఆటోలను శుభ్రం చేసుకుని అడ్డాపైకి వెళ్లేవారు. కడుపు కట్టుకొని ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రకటించడం పట్ల ప్రయాణికుల కోసం ఆటో డ్రైవర్లు ఆటోలను రోడ్డుపై పెట్టుకుని ప్రయాణికుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మూడు రోజులుగా గిరాకి లేక అడ్డపై నిలిపి నిరాశతో ఇంటికి వెళుతున్నారు.

ఆటో నడిపి కాస్తో కూస్తో వచ్చిన ఆదాయంతో భార్య పిల్లలు గడపాల్సి వస్తుంది. కానీ ప్రస్తుతం గిరాకులు లేక ఆటోలలో ఎవరు ప్రయాణించడం లేదని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొద్దంతా ఆటో అడ్డాల మీదనే ఉంటున్న సరైన గిరాకీ లేకపోవడంతో ఆటో డ్రైవర్లకు రాబడి తగ్గుతోంది. పెరిగిన పెట్రోల్ ధరలతో సతమతమవుతున్నారు. వాహనాల కొనుగోళ్లకు చేసిన అప్పులు, రిపేర్లు, కిస్తీలు, ఇతరత్రా అవసరాలు వగైరాలతో ఆర్థికంగా ఆటో డ్రైవర్లు చితికిపోతున్నారు. నెలంతా కష్టపడినా.. చివరికి ఎక్కడోకాడ అప్పులు చేసి బతుకుబండిని లాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన సన్మానం...





### కురుమ, యాదవులకు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలి ..

### టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అంజన్ కుమార్ యాదవ్ ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, లోకేష్ కుమార్ యాదవ్ లు స్వాగతం పలికారు. వారి సంప్రదాయ ప్రకారం తలపాగా చుట్టి సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన సభ్యులకు భట్టి విక్రమార్క అభివాదం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కురుమ లకు అధిక జనాభా కలిగిన యాదవులకు నామినేట్ పదవులలో అధిక ప్రాధాన్యం కల్పించాలని కోరారు.



# మానుకోటను అభివృద్ధి చేసిందే శంకరన్న...



### అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్...

### కేసముద్రం బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు భానోత్ తారసింగ్...

మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:–మానుకోటలో ప్రతి అణువు అణువు శంకరన్న అభివృద్ధి మార్క్ కనిపిస్తుందిని కేసముద్రం బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భానోత్ తారసింగ్ అన్నారు.సోమవారం నాడు కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు..మానుకోటలో దళారులకు చోటు లేకుండా,అవినీతి,అక్రమాలకు తావు లేకుండా చేస్తే దీన్ని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు ఏకమై తమను ప్రజలు మరిచిపోతారన్న ఉద్దేశ్యంతో,ఇతర పార్టీలకు డబ్బులకు అమ్ముడుపోయిన ఘనత కొంతమంది బీఆర్ఎస్ నాయకులదని అన్నారు.కన్న తల్లి పాలు తాగి,కన్నా తల్లినే మోసం చేసిన వారు ఇప్పుడు ప్రగల్బాలు పలకడం సిగ్గుచేటన్నారు.బీఆర్ ఎస్ లో ఉండి,బీఆర్ఎస్ సిద్ధాంతాలను,కేసీఆర్ మాటలను గౌరవించని కొంత మంది వ్యక్తులు పార్టీ గురించి నీతులు పలుకడం చూస్తుంటే,దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే,మానుకోట అభివృద్ధి ప్రదాత,మానుకోట జిల్లా సాధకులు శంకరన్న పై చేసిన ఆరోపణలు నిరూపించాలని,వెంటనే మానుకోట ప్రజలకు,బీఆర్ ఎస్ కుటుంబ సభ్యులకు,శంకరన్నకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.తెలంగాణ ఉద్యమంలో అక్రమ వసూళ్లు చేసి కోట్ల రూపాయలు సంపాదించిన బ్లాక్ మెయిలరని ఇది నిజమా.. కాదా..అని మానుకోటలో ఎవరిని అడిగిన తెలుస్తుందన్నారు.నీవు ఏ వ్యాపారం చేస్తున్నావు.. నీకు ఇంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని మీ స్థానిక ప్రజలను అడిగితే చెబుతారని తెలిపారు.మరోసారి శంకరన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ శంకర్ నాయక్,గుగులోత్ వీరునాయక్, అంగోత్ రమేష్,రాజేందర్, భీమానాయక్, మిట్టగడుపుల మహేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





### బేగంపేటలో ఘనంగా స్వాగతించిన గవర్నర్, సిఎం

హైదరాబాద్,డిసెంబర్18 (అక్షరం న్యూస్):

శీతకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కి వచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీజీపీ రవి గుప్తా సాదర స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ముర్ము వెళ్ళారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఈ నెల 23వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ ఐదు రోజుల్లో రాష్ట్రపతి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మంగళవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బొల్లారం నుంచి బేగంపేట రూట్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.



## మట్టి ఇసుక ల్యాండ్ మాఫియాలపై పొంగులేటి హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్18 (అక్షరం న్యూస్):

మట్టి ఇసుక ల్యాండ్ మాఫియా లపై పొంగులేటి మార్క్ హెచ్చరిక చేశారు. గత ప్రభుత్వంలో ఇసుక మాఫియా, మట్టి మాఫియా. గుట్టల తవ్వకాలు మాఫియా అన్నిటిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతామని రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా స్థాయి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ వి పి గౌతం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ అదనపు కలెక్టర్లతో కలిసి ఆయన రెవిన్యూ సంబంధిత అంశాలపై సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లాలో కొనసాగిన రెవిన్యూ సంబంధిత అక్రమాలపై అధికారులు సమగ్రమైన విచారణ నిర్వహించి చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అక్రమార్కుల ఆగడాలను సహించదని పేర్కొన్నారు.

## తెలంగాణ నుంచి పోటీకి సోనియాకు ఆహ్వానం

- తీర్మానించిన కాంగ్రెస్ పిఎసి సమావేశం
- 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీల నియామకం
- వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ
- ఆరు గ్యారెంటీల అమలుకు గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక

హైదరాబాద్,డిసెంబర్18 (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఈసారి తెలంగాణ నుంచి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలని తెలంగాణ పీఏసీ తీర్మానించింది. గాంధీ భవన్‌లో సోమవారం కాంగ్రెస్ పొలిటికల్ అ÷ర్స్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఏసీ ఛైర్మన్ మాణిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ షబ్బీర్ అలీ, వీహెచ్ తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ముందుగా అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు పీఏసీ కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసారి జరిగిన పీఏసీ సమావేశంలో 5 అంశాలే ఎజెండాగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల వ్యూహం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ మీడియాకు వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతీ పార్లమెంట్ సెగ్మెంట్ కు ఒక్కో మంత్రికి ఇంఛార్జీ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జులను కాంగ్రెస్ పార్టీ నియమించింది. వచ్చే ఏడాది మార్చిలో పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా మంత్రులు, సీనియర్ నేతలను ఇంఛార్జులుగా నియమిస్తూ మార్పులు చేసినట్లు కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలు తెలిపాయి.

ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా సీతక్క, పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జిగా శ్రీధర్‌బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జిగా పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా జీవన్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా పి.సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నియమించింది.మెదక్ పార్లమెంట్ ఇంఛార్జిగా దామోదర్ రాజనర్సింహ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జిగా తుమ్మల నాగేశ్వరరావు, సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాల ఇంఛార్జిగా భట్టి విక్రమార్క, చేవెళ్ల, మహబూబ్‌నగర్ స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిగా జూపల్లి కృష్ణారావు, నల్గొండ పార్లమెంట్ ఇంఛార్జిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జిగా కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. జనవరిలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపింది. ఇకపోతే ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌లుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెపుతూ తీర్మానం చేశారు.

## ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**






హైదరాబాద్,డిసెంబర్18 (అక్షరం న్యూస్):

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని అన్నారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, రోడ్లు భవనాలు, డబల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలుపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ క్రింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ క్రింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీ తో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా, ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి, భూసేకరణకు, రైతులతో మాట్లాడతానని, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహాశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్ లు పునః పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో విధులకు హాజరు అవుతున్నది, పనిచేయు స్థలంలో ఉంటున్నది నివేదిక ఇవ్వాలన్నారు. 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కల్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని, వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని, సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని, ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, రెవిన్యూ, భూ, అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం

- ఓకే కుటుంబంలో ఆరుగురి దారుణహత్య
- స్నేహితుడి కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడు

నిజామాబాద్, డిసెంబర్18(అక్షరం న్యూస్)

నిజామాబాద్ జిల్లాలో ఓ కుటుంబంలో ఒక్కొక్కరుగా ఆరుగురు హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. స్నేహితుడని నమ్మితే ఏకంగా ఆ ఫ్రెండ్ కుటుంబాన్నే అంతం చేశాడు. పైగా పగ, ప్రతీకారం లాంటివి కూడా లేవు. కానీ వారం రోజులపాటు స్నేహితుడి కుటుంబాన్ని ఓ నర హంతకుడు పొట్టన పెట్టుకున్నాడని తెలిసి జిల్లా వాసులతో పాటు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. వరుస డెడ్ బాడీలు దొరకడంతో పోలీసులకు సైతం ఏం జరుగుతుందో మొదట అర్థం కాలేదు. స్నేహితుడు కుటుంబాన్ని ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడని, అది కూడా ఆస్తి కోసం ఈ దారుణానికి పాల్పడ్డాడని తెలిసి పోలీసులే షాకయ్యారు. నిందితుడు మొదటగా తన స్నేహితుడ్ని హత్య చేశాడు. ఆపై ఆయన భార్యను కడతేర్చి.. కొంచెం గ్యాప్ లో వారి పిల్లల్ని హత్య చేశాడు. స్నేహితుడి ఇద్దరు చెల్లెళ్లను సైతం దారుణంగా చంపి శవాలను తనకు వీలున్న చోట పడేస్తూ వెళ్లిపోయాడు. మొదట మూడు హత్యలను ప్రధాన నిందితుడు ఒక్కడే చేయగా, చివరగా చంపిన ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9 నుంచి వారం రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగుర్ని హత్య చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వరుస హత్యలతో డిచ్‌పల్లి మండలం మాక్లూరులో విషాదఛాయలు కనిపిస్తున్నాయి. నిజమాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం మాక్లూర్ కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి కుటుంబం మొత్తం హత్యకు గురైంది. మాక్లూర్ కు చెందిన ప్రసాద్ కుటుంబం ఆ గ్రామాన్ని వదిలేసి మాచారెడ్డికి వెళ్ళిపోయి అక్కడ స్థిరపడింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రసాద్ కు మాక్లూర్ లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడు ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. లోన్ రాకపోవడంతో ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్ పై ప్రసాద్ ఒత్తిడి చేశాడు. ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. మొత్తం ఆరుగుర్ని హత్య చేశాడు. మొదట ప్రసాద్ ను అతడి ఫ్రెండ్ ప్రశాంత్ హత్య చేశాడు. డిచ్‌పల్లి వద్ద హైవే పక్కన ఎవరికి అనుమానం రాకుండా ప్రసాద్ మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. ప్రసాద్ ను పోలీసులు తీసుకెళ్లారని చెప్పి నమ్మించి అతడి భార్యను తీసుకెళ్లి బాసర వద్ద గోదావరిలో పడేశాడు ప్రశాంత్. ప్రసాద్, రమణి దంపతులకు సంతానం ఇద్దరు కవల పిల్లలు. చిన్నారులు ఇద్దర్ని ఏవో మాయమాటలు చెప్పి బయటకు తీసుకెళ్లి.. కవల పిల్లల్ని హత్యచేసి పోచంపాడ్ సోన్ బ్రిడ్జి వద్ద కాలువలో పడేశాడు నిందితుడు ప్రశాంత్. మీ అన్నా వదినల్ని పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పి నమ్మించి ప్రసాద్ ఇద్దరు చెల్లెళ్లను వేర్వేరుగా తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేశాడు. అయితే మొదటి 3 హత్యలు ప్రధాన నిందితుడు ప్రశాంత్ ఒక్కడే చేశాడని, తరువాత ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609